ప్రజాశక్తి

ఆదివారం 24 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

జిల్లా వెనుకబాటును
రాజకీయ ఎజెండాగా మార్చాలి

- రూ.10 వేల కోట్లు తెస్తామన్న పార్టీలకే ఓట్లు వేస్తామని చెప్పాలి
- 'ప్రకాశం'ను వెనుకబడిన జిల్లాగా ప్రకటించాలి
- కలెక్టరేట్ వద్ద ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా వెనుకబాటును ఒక రాజకీయ ఎజెండాగా మార్చాలని, జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు తెస్తామన్న పార్టీలకే ప్రజలు ఓట్లు వేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పోరుబాట – పాదయాత్ర ముగింపు సందర్భంగా స్థానిక కర్నూలురోడ్డు ఫ్లైఓవర్ వద్ద పాదయాత్ర బృందానికి సిపిఎం నాయకులు ఘనస్వాగతం పలికారు. ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో కొండపి మండలం, పెరిదేపికి చెందిన చిన్నారులు కోలాటం చేస్తూ ప్రదర్శన ముందుకు భాగంలో నడిచారు. అక్కడ నుంచి ప్రదర్శన, ర్యాలీ ఆర్టీసి బస్టాండ్, అద్దంకి బస్టాండ్, బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్, మస్తాన్ దర్గా, ట్రంకు రోడ్డు, మిరియాలపాలెం సెంటర్ చర్చి సెంటర్ మీదుగా కలెక్టరేట్ వద్దకు చేరింది. ఒంగోలు కలెక్టరేట్

బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ఒంగోలులో ర్యాలీలో సిపిఎం పాదయాత్ర బృందం, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. తొలుత ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్ ఆధ్వర్యంలో గాయకులు ఆలపించిన చైతన్య గీతాలు ప్రజలను ఆలోచింపజేశాయి. ధర్నా కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ దొనకొండలో పారిశ్రామిక కారిడార్ చేస్తామన్న ప్రభుత్వం హామీలు మాటలకే పరిమితమయ్యాయన్నారు. పశ్చిమ ప్రకాశంలో తాగునీటికి జనం అల్లాడుతున్నారని, కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాలలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు హాజరు కావాలన్నారు. కొట్టుకుపోయిన గుండ్లకమ్మ గేటు పెట్టడం వైసిపి ప్రభుత్వానికి చేతకాలేదని, ఈ ప్రాజెక్ట్ నుంచి తాగునీరు ఇచ్చే పరిస్థితి లేదన్నారు.

డెయిరీని నాశనం చేసిన ప్రభుత్వాలు

ఒంగోలు డెయిరీని గత ప్రభుత్వం మూసివేస్తే, వైసిపి ప్రభుత్వం అమూల్ సంస్థకు అప్పగించిందని వి.శ్రీనివాసరావు చెప్పారు. గత ప్రభుత్వం అన్నీ అమరావతి చుట్టూ పెడితే ఈ ప్రభుత్వం ఏమీ చేయకుండా వదిలేసిందన్నారు. ఈ యాత్ర ప్రారంభం మాత్రమేనని, భవిష్యత్తులో కొనసాగాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివద్ధికి ఏమి చేశారో ప్రభుత్వం లెక్కలు చెప్పాలన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. విద్యుత్ భారాలపై సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ ఒకటి నుంచి జిల్లా సదస్సులు నిర్వహిస్తామని, విద్యుత్ ఛార్జీలపై పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రజా సమస్యలపై భవిష్యత్తు పోరాటాలు

పాదయాత్రలో వచ్చిన సమస్యలపై భవిష్యత్తు పోరాటాలు చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, పాదయాత్ర బృంద నాయకులు జివి కొండారెడ్డి తెలిపారు. సిపిఎం బృందం చేపట్టిన పాదయాత్ర 14 రోజులలో 320 కిలోమీటర్లు సాగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించామన్నారు. జిల్లాలో 38 మండలాలు ఉండగా 9 మండలాలకే సాగునీటి వసతులు ఉన్నాయని, మిగిలిన మండలాలకు లేవన్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కాంట్రాక్టర్ల కోసం ప్రాజెక్టల అంచనాలు పెరుగుతున్నాయని, 2లో

ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం..

- అక్రమ కేసులపై న్యాయపోరాటం
- భవిష్యత్తు కార్యాచరణపై ఉమ్మడి ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జుల సమావేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జగన్ అరాచక పాలనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి టిడిపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని, అక్రమంగా కార్యకర్తలపై పెట్టిన కేసులపై లీగల్ టీం ఏర్పాటు చేసి న్యాయపోరాటం చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జులు తీర్మానించారు. శనివారం ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజి అధ్యక్షతన ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసనసభ్యులు, ఇన్‌చార్జులు భవిష్యత్తు కార్యచరణపై సమావేశమయ్యారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు, అద్దంకి శాసన సభ్యులు గొట్టిపాటి రవి కుమార్, పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డిబివి స్వామి, యర్రగొండపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, కందుకూరు ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, పార్టీ ముఖ్య నేతలు పలు విషయాలపై చర్చించి అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ మాట్లాడుతూ టిడిపి సానుభూతి పరులపై అక్రమంగా కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పోలీసుల కూడా చట్ట ప్రకారం వ్యవహరించలేడం లేదని అసహనం వ్యక్తం చేశారు. కొండపి శాసన సభ్యులు డాక్టర్ డోలా బాలవీరాజనేయస్వామి మాట్లాడుతూ జగన్‌కు రాజకీయ పతనం ప్రారంభం అయ్యిందని, చంద్రబాబు అక్రమ అరెస్టుపై అన్ని వర్గాల ప్రజలూ వైసీపీ పాలనను చీదరించుకుంటున్నారని అన్నారు. పర్చూరు శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ చిన్న చిన్న వాటికి కూడా టిడిపి కార్యకర్తలపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతున్నారన్నారు. ఈ కేసులపై న్యాయపోరాటం చేస్తామన్నారు.

సమావేశమైన టిడిపి ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు

జగనన్న కాలనీని పరిశీలిస్తున్న రమాదేవి, గంగయ్య

గృహ నిర్మాణాలకు
అదనంగా రూ.3 లక్షలివ్వాలి

- ప్రస్తుతం ప్రభుత్వం ఇచ్చే మొత్తం సరిపోని పరిస్థితి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రమాదేవి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలులో తట్టు ప్రాంతంలో ఇచ్చిన నివేశనా స్థలాలకు ప్రభుత్వం అందించే యూనిట్ కాస్ట్ రూ.1.85 లక్షలు ఎలాగూ చాలటం లేదని, దీనికి అదనంగా మరో రూ.మూడు లక్షలు చొప్పున లబ్ధిదారులకు అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డి.రమాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం భట్టిప్రోలు జగనన్న కాలనీని సిపిఎం బృందం పరిశీలించి లబ్ధిదారుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ గ్రామంలో సుమారు 1100 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయగా.. వీటిలో 200 పట్టాల వరకు కోర్టు వివాదంలో ఉందన్నారు. మిగిలిన లబ్ధిదారులందరూ తప్పనిసరిగా గహాలు నిర్మించాలని, లేని పక్షంలో పట్టాలు రద్దు చేస్తామంటూ అధికారులు నోటీసులతో బెదిరించడం సరికాదన్నారు. ఈ ప్రాంతం అంతా బాడవ పొలాలకు సంబంధించినదని, ఏ కొద్దిపాటి వర్షం వచ్చినా ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిసినా ఇక్కడ పట్టాలు ఇవ్వటం సరికాదన్నారు. సుమారు ఎనిమిది అడుగుల మేర బేస్‌మట్టం నిర్మిస్తే తప్ప ఇక్కడ గహాలు చేపట్టలేని పరిస్థితి 2లో

జిపిఎస్ అమలు చేస్తామనడం విడ్డూరం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా

అధికారంలోకి వచ్చిన వారంలో సిపిఎస్ రద్దు చేస్తానని ఎన్నికల ముందు ప్రకటించిన వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సిఎం అయ్యాక ఇచ్చిన హామీ అమలు చేయకుండా.. కొత్తగా జిపిఎస్ అమలు చేస్తామని చెప్పటం విడ్డూరంగా ఉందని బాపట్ల ఫ్యాప్టో నాయకులు అన్నారు. ఫ్యాప్టో పిలుపు మేరకు శనివారం బాపట్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు వద్దన్నా బలవంతంగా ప్రభుత్వం జిపిఎస్ విధానాన్ని ప్రతిపాదించటం.. దీనిపై కేబినెట్ అంగీకారం తెలపటం ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలకు మోసం చేయడమేనని అభిప్రాయపడ్డారు. ఫ్యాప్టో అండ్ ఏపీ సిపిఎస్, ఈఏ, యూఎస్ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ నుండి నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరుకావడం, 23వ తేదీ సాయంత్రం తాలూకా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు, 25న చలో కలెక్టరేట్ నిర్వహించాలని నిర్ణయించామన్నారు.

ధర్నా చేస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు

అనంతరం తమ డిమాండ్లు తెలియజేస్తూ ఉన్న వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్‌కు నాయకులు అందజేశారు. కార్యక్రమంలో ఫ్యాప్టో అనుబంధ, ఉద్యోగ సంఘాల, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాజకీయ ఎజెండాగా మార్చాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రాజెక్ట్‌లు పూర్తి కావటం లేదన్నారు. పశ్చిమ ప్రాంతంలో కిడ్నీ సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారన్నారు. గుంటూరు తరువాత మిర్చి పండించే జిల్లాలో ప్రకాశం ఉందని, ఇక్కడ నుంచి యార్డుకి మిర్చి తీసుకెళ్ళి అమ్ముకుని రావాలంటే రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. పశ్చిమ ప్రాంతంలో మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పాదయాత్రలో సుమారు 130 సమస్యలపై అర్జీలు వచ్చాయని, వాటిపై భవిష్యత్తులో పోరాటాలు చేస్తామన్నారు. ధర్నాకు సంఘీభావం తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిపై పాలకులకు చిత్తశుద్ధి లేదని, జిల్లా ఏర్పడి 53 ఏళ్లయినా నేటికీ అభివృద్ధి చెందలేదన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ శంకుస్థాపన జరిగి 23 ఏళ్లయినా నేటికీ పూర్తి కాలేదని, ముంపు నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసం కల్పించటంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో జరిగే పోరాటాలకు తాము మద్దతు ఇస్తామన్నారు. ధర్నా కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు పూనాటి ఆంజనేయులు, వై.సిద్ధయ్య, జాలా అంజయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, ఎస్‌కె మాబు, వెల్లంపల్లి ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు కంకణాల రమాదేవి, పి.కల్పన, బి.రఘురామ్, వి.బాలకోటయ్య, ప్రసంగించారు. అనంతరం డిఆర్‌ఓ ఆర్.శ్రీలతను కలసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పాదయాత్ర బృంద సభ్యులు కె.మాల్యాద్రి, ఎమ్‌డి రఫీ, సిహెచ్ వినోద్, సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అదనంగా రూ.3 లక్షలివ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

నెలకొందన్నారు. ప్రభుత్వం అందించే బిల్లులు బేస్‌మట్టానికే సరిపోతే గృహం ఏ విధంగా నిర్మించాలని లబ్ధిదారులు వాపోయారు. ఇందుకుగానూ ప్రభుత్వం స్పందించి అదనంగా మరో మూడు లక్షల రూపాయల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అసలు ఈ కాలనీకి మెరకలకు ఎంత బడ్జెట్ కేటాయించారు.. ఆ బడ్జెట్లో నరకల తోలించారా..? లేదా..? అసలు బడ్జెట్ ఉందా.. లేదా..? అనే వివరాలతో అధికారులు తక్షణం కాలనీని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా కాలనీకి రహదారులు లేకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారని, కనీసం ప్రధాన రహదారినైనా నిర్మిస్తే కొంతమేర ఉపయోగపడుతుందన్నారు. రహదారి సరిగ్గా లేకపోవడంతో లబ్ధిదారులు గృహవినియోగ సామగ్రిని తెచ్చుకోవడానికి కూడా అదనపు భారం పడుతుందని, సిమెంట్ కట్ట తీసుకురావడానికి అదనంగా మరో కట్టకు 50 రూపాయలు చొప్పున చెల్లించాల్సిన దుస్థితి లబ్ధిదారులకు ఎదురవుతోందని పేర్కొన్నారు. రహదారులు సరిగా లేకుండా లబ్ధిదారులను ఇల్లు కట్టాలని ఒత్తిడి చేయడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ముఖ్యంగా రహదారుల నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు.

సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య మాట్లాడుతూ కాలనీకి కనీస మౌలిక వసతులు లేకుండా గృహాలు ఏ విధంగా నిర్మిస్తారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన లబ్ధిదారులు సైతం గృహ నిర్మాణాలు పూర్తిగా చేపట్టలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాలనీకి కనీస రహదారులు గానీ, తాగునీటి సౌకర్యం, విద్యుత్తు సౌకర్యం వంటి మౌలిక వసతులు కూడా కల్పించలేని దుస్థితిలో పాలకులు ఉన్నారని చెప్పారు. గృహ నిర్మాణాలకు సైతం నీరు అందుబాటులో లేక బయట నుండి పీపా 200 చొప్పున కొనుగోలు చేసి మరీ లబ్ధిదారులు గృహాలు నిర్మించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. తక్షణం మౌలిక వసతులపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. 1100 పట్టాలు పంపిణీ చేస్తే సుమారు 330 నుంచి లబ్ధిదారులు గృహాలను నిర్మించలేకపోయారని, దానికి కారణం రహదారులు, తాగునీరు, లేకపోవటమేనన్నారు. కార్యక్రమంలో సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు టి.కష్ణమోహన్, భట్టిప్రోలు కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ, నాయకులు జి.నాగరాజు, బట్టు నాగమల్లేశ్వరరావు, బోరుగడ్డ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పొదిలి

యుటీఎఫ్ పొదిలి ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి పి బాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన పొదిలి డివిజన్ (పొదిలి మర్రిపూడి కొనకనమిట్ల) మండలాల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అడిట్ కమిటీ సభ్యులు పి రమణారెడ్డి, జిల్లా సహాధ్యక్షులు షేక్ అబ్దుల్ హై హాజరై యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకల పోస్టర్ను, కరపత్రాలను సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి రమణారెడ్డి మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘం ఆవిర్భవించి 50 సంవత్సరాలు అయిన సందర్భంగా రాష్ట్ర సంఘం, విద్యారంగంలో ఉన్న సమస్యలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ స్వర్ణోత్సవ వేడుకల ప్రచార జాతాను ఈ నెల 21వ తేదీన హిందూపురం, ఇచ్ఛాపురం నుంచి ప్రారంభించిందని అన్నారు. మన జిల్లాలో ఈ నెల 26వ తేదీన కనిగిరి పట్టణంలోకి ప్రవేశిస్తుందని, కనిగిరి నుంచి బేస్తవారిపేట, మార్కాపురం, పొదిలి, చీమకుర్తి మీదుగా ఒంగోలుకు చేరుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు, జిల్లా సిపిఎస్ కన్వీనర్ షేక్ అబ్దుల్ హై, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు బి బుచ్చిబాబు, పొదిలి, కొనకనమిట్ల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాలడుగు వెంకటేశ్వర్లు, గాలిముట్టి రమేష్, బొజ్జ కృపారావు, గోనె శ్రీనివాసులు, వియస్‌కె రాజేశ్వరరావు, పోలు శ్రీనివాస్‌రెడ్డి, జి ఐజాక్ బాబు, చవళం వెంకటేశ్వర్లు, సానికొమ్ము సత్యనారాయణరెడ్డి, సింగంపల్లి సుబ్బారావు, కోనంకి సంజీవరావు, చంద్రమౌళి, బూదాల దేవప్రసాద్, ఎం రాజవర్ధన్ రావు, లుక్కాని వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి నారాయణరెడ్డి, కె నర్సారెడ్డి, హరిబాబు, ఎం నాగార్జున రావు, శేషారావు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

దాతల సహకారం అభినందనీయం

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

విద్యాభివద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని చెన్నపునాయునిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ చాంద్ భాషా అన్నారు. మండలంలోని అటవీ ప్రాంత గ్రామమైన మైలుచర్ల నుంచి విద్యార్థులను చెన్నపునాయునిపల్లి పాఠశాలకు తీసుకు వచ్చేందుకు చెన్నపునాయునిపల్లి గ్రామానికి చెందిన యనమల నాగార్జున, నాగరాజు బ్రదర్స్ వాహన సౌకర్యం కల్పించనున్నట్లు హామీ ఇచ్చి ఉన్నారు. ఆ హామీ మెరకు శనివారం రూ 90 వేల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చాంద్ భాషకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు యనమల నాగార్జున, నాగరాజు లను గ్రామస్తులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యనమల పెద్ద సుబ్బయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు పెరుగు సుబ్బరామయ్య, పిఎంసి చైర్మన్ షేక్ రజాక్, గ్రామస్తులు దేశనముకుల నారాయణ, జక్కా నరసింహారావు, ఉపాధ్యాయుడు షరీఫ్ లు పాల్గొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఆర్పీలు డిమాండ్ చేశారు. మండలంలోని సీఆర్పీలు శనివారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎం ఈ ఓ జె ప్రసాద రావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామన్నారు. సహచర ఉద్యోగుల వలె తమకు కూడా 23 శాతం జీతం పెంచాలని వారు కోరారు. తమ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25న విజయవాడలో చేపట్టే ధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు తాము వెళుతున్నట్లు అందుకు ఆరోజు తమకు సెలవు మంజూరు చేయాలని ఎంఈఓ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ దీప్తి, సిఆర్‌పిలు డివి నారాయణ, గోదాసు రమణయ్య, సతీష్, మహేశ్వర్ రెడ్డి, శివరామయ్య తదితరులు పాల్గొన్నారు

పాత పెన్షన్‌ను అమలుచేయాలని ర్యాలీ

ప్రజాశక్తి-పొదిలి

గత ఎన్నికలకు ముందు ఉద్యోగ ఉపాధ్యాయల సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పకుండా మడమ తిప్పకుండా పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలనియుటిఎఫ్ రాష్ట్ర నాయకులు పిల్లి రమణారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో పొదిలి పట్టణంలోనివిశ్వనాథపురంలో ఉద్యోగులు ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా అధికారంలోకివచ్చిన వారంలోగా సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలు చేస్తామన్న హామీలను మరువవద్దన్నారు. దివంగత ముఖ్యమంత్రివైఎస్ రాజశేఖర్ రెడ్డి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఆయన రాజకీయ వారసుడిగా రాష్ట్ర రాజకీయాలలో మాట తప్పను-మడమ తిప్పనంటూ ఇచ్చిన హామీలను అమలు పరస్తున్న మీరు అందుకు భిన్నంగా వ్యవహరించడం తగదన్నారు. ఈ సందర్భంగా మాట తప్పవద్దు... మడమ తిప్పవద్దు అంటూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఉపాధ్యాయులు ఉద్యోగులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విద్యుత్ ఎస్ఈ కెవిఎస్ సత్యనారాయణ

రూ.843 కోట్లతో ఆర్‌డిఎస్‌ఎస్ స్కీమ్ పనులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జిల్లాలో రూ.843 కోట్లతో ఆర్‌డిఎస్‌ఎస్ స్కీమ్ పనులను డిసెంబర్‌లో ప్రారంభించి వచ్చే జూన్, జులై నెలల్లో పూర్తి చేస్తామని విద్యుత్ ఎస్ఈ కెవిఎస్ సత్యనారాయణ అన్నారు. శనివారం యర్రగొండపాలెంలోని అంబేద్కర్ భవనంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన్ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్‌డిఎస్‌ఎస్ స్కీమ్ సంబంధించి ప్రస్తుతం సర్వే జరుగుతోందని తెలిపారు. ఈ స్కీమ్ ద్వారా వ్యవసాయానికి ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే ప్రతి గ్రామానికి 24 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు త్రీఫేస్ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లాలో 676 వ్యవసాయ ఫీడర్లు ఉన్నటు వివరించారు. విద్యుత్ యునిట్లు 200 దాటితే వారికి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అడిగిన ప్రతి రైతుకు వేగంగా ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేస్తునట్లు తెలిపారు. జిల్లాలో విద్యుత్ బకాయిలు రూ.590 కోట్ల దాకా ఉన్నాయని అన్నారు. వాటిలో రూ.460 కోట్లు ఆర్‌డబ్ల్యూఎస్, గ్రామ పంచాయితీలకు సంబంధించిన బకాయిలు ఉన్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో విద్యుత్ ఈఈ నాగేశ్వరావు, ఏఈలు పి అల్లూరయ్య, పి కిషోర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలినేనిని కలిసిన జడ్పీటీసీలు

ప్రజాశక్తి-కనిగిరి

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డిని హనుమంతుని పాడు, వెలిగండ్ల జడ్పిటిసి సభ్యులు దద్దాల నారాయణ, గుంటక తిరుపతిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ద్వారపనేని చంద్రశేఖర్‌లు విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి బోకేను అందజేశారు. కనిగిరి నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితుల గురించి బాలినేనికి వివరించారు. పార్టీ అభివృద్ధికి తాము కృషి చేస్తున్నామని ఆయనకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.

వైద్యశాలకు కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు యర్రగొండపాలేనికి చెందిన ఆదిత్య ఒకేషనల్ కళాశాల చైర్మన్ సూరే రమేష్ ఆధ్వర్యంలో శనివారం కంప్యూటర్‌ను బహూకరించారు. వైద్యశాల డెవలప్మెంట్ కోసం కళాశాల తరపున కంప్యూటర్ అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏరియా వైద్యశాల డిప్యూటీ డిఎంహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వైద్యశాల అభివృద్ధికి దాతలు సహకరించాలని తెలిపారు. కంప్యూటర్ అందజేసిన సూరే రమేష్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం రాజగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చింతపల్లి శేష సేనారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'బాలల బాధ్యత అందరిదీ..'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని కొలుకుల పంచాయతీలో సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం బాలల రక్షణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పిల్లల బాధ్యతను మనందరం కలిసి తీసుకోవాలన్నారు. మదర్స్ పేరెంట్స్ యూత్‌లు బాల పంచాయతీ కమిటీ వారు గ్రామంలో ఉన్న సమస్యలపై మాట్లాడుతూ ముఖ్యంగా డ్రాప్ అవుట్ స్టూడెంట్స్, బాల్య వివాహాలపైన ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని తెలిపారు. కార్యక్రమంలో సార్డ్స్ సంస్థ ఏపీఎం మరియబాబు, కొలుకుల సబ్ సెంటర్ ఎంఎల్‌హెచ్ పి జాస్మిన్, పంచాయతీ సెక్రెటరీ ఆంజనేయులు నాయక్, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగరాజు, సివిల్ ఇంజనీర్ రమాదేవి, డిజిటల్ అసిస్టెంట్ చంద్రకళ, ఏటీఎం మరియబాబు, సిఎఫ్ఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలు తనిఖీ

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

ముండ్లపాడు గ్రామంలో నర్సరీలను హార్టికల్చర్ ఏఓ పి విష్ణుప్రియ తనిఖీ చేశారు. కొత్తగా నర్సరీ నిర్మించాలంటే తప్పక లైసెన్సు పొందాలని అన్నారు. రైతులకు నారు విక్రయించినప్పుడు నర్సరీ నిర్వాహకులు తగు రసీదు తప్పనిసరిగా రైతుకు ఇవ్వాలని, రికార్డుల నిర్వహణ సక్రమంగా జరగాలని సూచించారు. రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే తగు చర్యలు తీసుకోనున్నట్లు ఏఓ తెలిపారు

IN THE HONOURABLE COURT OF THE PRINICIPAL SENIOR CIVIL JUDGE, AT SRIKAKULAM
E.P. No. 7 / 2022 in O.S. No. 42 / 2021

Between: **Darapu Venkata Ramana**
--Decree Holder / Plaintiff

And:
1. Narisipuram Satyanarayana Patnayak
2. Narisipuram Eswarprasad Patnayak
--Judgment Debtors /Defendants

To,
1. Narisipuram Satyanarayana Patnayak S/o Late Narisipuram Venkata Kurma Adinarayana Patnayak
2. Narisipuram Eswarprasad Patnayak S/o Late Narisipuram Venkata Kurma Adinarayana Patnayak
Both of you residing at Door No. 17-24-6/1, Bosu Nagar, Near Renukamma Temple, Chreela (V) Prakasam District.

పై నెంబర్ కేసు లో డిక్రీ హెూల్డర్ గారు మీ పై Order - 21, Rules 32 & 34 of CPC పకారం రెగ్యులర్ రెజిస్టర్డ్ క్రయ దస్తావేజును వ్రాయించి రిజి స్టేషన్ చేయించ వలసినది గా కోరుచు పై కోర్ట్ లో E.P. No. 7 /2022 in O.S. No%. 42 / 2021 పిటిషన్ ను దాఖలు చేసుకుని మీ ఇరువురుకు అనేక సార్లు పై కోర్ట్ నుండి నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుటవలన ఈ వార్తా పత్రిక ద్వారా పై కోర్ట్ వారి ఆర్డర్ ప్రకారం మీ ఇరువురుకు తెలియచేయినది ఏమనగా మీరు **తే.10-10-2023 దిన ఉదయం గం॥10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారాగాని పైకోర్టు వారి ఎదు హాజరై పై కేసు లో మీకు గల అక్షేపణలు తెలియజేసుకొనగలరు. లేని యెడల సదరు E.P. No.7/2022 in O.S. No. 42 / 2021 పిటిషన్ ను మీ పరోక్షమునందు తీర్మానించగలరని ఇందు మూలంగా మీకు తెలియజేయడమైనది.

SRI U.NAGAMANIKUMAR
Advocate,
Door no 4-6-66, Near Rammandir
Palakonda Road, Srikakulam.
Cell-9440372477.

ప్రజాశక్తి
ఆదివారం 24 సెప్టెంబరు 2023

ప్రబలిన సీజనల్ వ్యాధులు

వైద్యశాలలో కిటకిటలాడుతున్న రోగులు

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

మండల కేంద్రమైన పెద్దదోర్నాలలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలో జ్వర పీడితులతో కిటకిటలాడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు జలుబు దగ్గు, జ్వరం వాంతులు, విరోచానాలు ప్రబలాయి. దీంతో గ్రామాలో వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ సక్రమంగా నిర్వహించక పోవడంతో గత్యంతరం లేక రోగులు పెద్ద దోర్నాలకు వచ్చి ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేట్ వైద్యశాలలో వేలకు వేలు ఖర్చు చేసి చికిత్సలు పొందాల్సి వస్తుందని రోగులు వాపోతున్నారు. ప్రభుత్వ వైద్యశాలలో రోగులు రోజురోజుకూ పెరుగుతుండడంతో బెడ్లు లేక అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లోనే వైద్య శిబిరాలు నిర్వహించి చికిత్సలు అందించాలని కోరుతున్నారు.

వర్షాలతో వ్యాధులు ప్రబలాయి

డాక్టర్ భాస్కర్ కుమార్, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్, పెద్ద దోర్నాల

కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కాచి చల్లార్చిన నీళ్లనే తాగాలి. అనారోగ్యానికి గురైన వెంటనే వైద్యశాలకు వచ్చి చికిత్సలు పొందాలి.

పిల్లలకు సెల్ ఫోన్ అలవాటు చేయొద్దు

ప్రజాశక్తి-కొమరోలు

పిల్లలకు సెల్ ఫోన్లు అలవాటు చేయవద్దని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వసంతకుమారి అన్నారు. పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా కొమరోలు కేంద్రం-2, రాజుపాలెం అంగన్‌వాడీ కేంద్రాలలో ఏర్పాటుచేసిన చిన్న పిల్లల తల్లులు, గర్భిణుల సమావేశంలో ఆమె మాట్లాడారు. చిన్నపిల్లలకు సెల్ ఫోన్లు అలవాటు చేయడమంటే అనారోగ్యాన్ని కొనితెచ్చుకోవడమేనని అన్నారు. పూర్వ కాలంలో ప్రకృతి సహజమైన సమృద్ధిని కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల నేడు 90 సంవత్సరాల వయసు గల వృద్ధులు కూడా ఆరోగ్యంగా ఉంటున్నారని అన్నారు. అయితే నేటి పిల్లలకు డబ్బా పాలు, యువత ఫాస్ట్ ఫుడ్ తీసుకోవడం వల్ల అనారోగ్యానికి గురై సరిగా నడవలేకపోతున్నారని ఆమె విచారం వ్యక్తం చేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారాన్ని తయారు చేసుకోవచ్చని ఆమె సూచించారు. మనకు లభించే చిరుధాన్యాలతో మంచి పౌష్టికాహారాన్ని తయారు చేసుకోవచ్చని అన్నారు. వాటిని ఎలా తయారు చేసుకోవచ్చో వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్త సుబ్బరత్నమ్మ స్వయంగా చిరుధాన్యాలతో తయారు చేసిన పౌష్టిక ఆహారాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, రాజుపాలెం సర్పంచ్ హాటెల్ పీరా షేక్, పిల్లల తల్లులు, గర్భిణులు తదితరులు పాల్గొన్నారు.

ఏరియా వైద్యశాలకు కంప్యూటర్ బహూకరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు యర్రగొండపాలేనికి చెందిన ఆదిత్య ఒకేషనల్ కళాశాల చైర్మన్ సూరే రమేష్ ఆధ్వర్యంలో శనివారం కంప్యూటర్‌ను బహూకరించారు. వైద్యశాల డెవలప్మెంట్ కోసం కళాశాల తరపున కంప్యూటర్ అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఏరియా వైద్యశాల డిప్యూటీ డిఎంహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వైద్యశాల అభివృద్ధికి దాతలు సహకరించాలని తెలిపారు. రోజురోజుకూ రోగుల సంఖ్య పెరుగుతుందన్నారు. వారికి అవసరమైన బల్లలు, ఫర్నీచర్ అవసరం ఎంతైనా ఉందన్నారు. దాతల సహకారం ఉంటే వైద్యశాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని చెప్పారు. కంప్యూటర్ అందజేసిన సూరే రమేష్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం రాజగోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చింతపల్లి శేష సేనారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కంప్యూటర్‌ను బహూకరిస్తున్న దృశ్యం

కంది పంట పరిశీలన

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలంలో గత ఐదు సంవత్సరాలుగా కంది పంట సాగు చేస్తున్న రైతులు విపరీతంగా నష్టపోతున్నారు. కంది పంట వేసిన మూడు నెలల కాలవ్యవధిలో కంది పంట తెగులు సోకి మొక్క నశించి పోతోంది. దీంతో రైతులు కంది పంటసాగు చేయడం మానేశారు. అయితే ఈ సంవత్సరం కొన్ని ప్రాంతాల్లో కంది పంట సాగు చేస్తున్నారు. గిద్దలూరు మండల వ్యవసాయ అధికారి వై విజయభాస్కర్ రెడ్డి మండలంలో బురుజుపల్లె గ్రామం కంది పంట పొలాలు క్షేత్ర పరిశీలన చేశారు. కంది పంట దాదాపు 3 నెలల కాలంలో స్టెరిలిటీ మొజాయిక్ అనే వైరస్ ద్వారా వెర్రి తెగులు సోకి మొక్క లేత ఆకుపచ్చ రంగులో మారి లేత ఆకులను ఈ వైరస్ విపరీతంగా తొలుస్తుంది. దీంతో మొక్క పూత పూయదు. ఈ తెగులు ఏసీరియా కజానీ అనే ఇరియోఫీడ్ నల్లి ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఈ తెగులు నివారణకు పంట 60 నుంచి 80 రోజులప్పుడు 3 గ్రాముల గంధకం పొడి లేదా 4 మి.లీ కెరాథేన్ లేదా 2.0మి.లీ ప్రొపగైట్‌ను లీటర్ నీటిలో కలిపి వారానికొకసారి, రెండుసార్లు చొప్పున పిచికారీ చేసి పంటను కాపాడుకోవచ్చని రైతులకు సూచించారు.

కావాల్సిన ఎరువులు అన్ని రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని, సద్వినియోగం చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయాధికారి మహబూబ్‌బాషా, విహెచ్‌ఎ కిరణ్మయి, రైతులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

- ముగ్గురికి తీవ్ర గాయాలు
- పరిస్థితి విషమం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి తీవ్రగాయాలైన సంఘటన శనివారం రాత్రి జరిగింది. అందిన వివరాల ప్రకారం చదలవాడ పంచాయతీలోని కేశినేని వారిపాలెం గ్రామానికి చెందిన వాలంటీర్ సుధీర్ మద్దిపాడు మండలం ఎంపిసి నగర్‌కు చెందిన అనిల్ ద్విచక్ర వాహనంపై ఒంగోలు నుంచి చదలవాడ వస్తున్నారు. ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన సామినేని తేజ ద్విచక్ర వాహనంపై ఒంగోలు వెళుతుండగా మద్దిరాలపాడు చదలవాడ మధ్య ఉన్న గుండ్లకమ్మ చప్టాపై ఎదురురెదురుగా ఢీకొనడంతో ముగ్గురు రోడ్డుపై పడడంతో తీవ్రగాయాలైనాయి. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ హరిబాబు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద వివరాల సేకరించారు. వైద్యం చికిత్సల నిమిత్తం క్షతగాత్రులను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

జీపీఎస్ రద్దు చేయాలని నిరసన

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు శనివారం గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద జిపిఎస్ రద్దు చేయాలని ఫ్యాప్టో పక్షాన నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో చైర్మన్ యల్లా శ్రీనివాసులు కో చైర్మన్ బిరంగారెడ్డి, కో చైర్మన్ టి సుబ్బరాయుడు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రావణ్ కుమార్

ఓపీఎస్ అమలుపర్చాలి: ఆపస్

ప్రజాశక్తి-కనిగిరి

ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు తక్షణమే సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్ అమలు పరచాలని ఆపస్ రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్. శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. కనిగిరిలోని నాలుగో వార్డ్ పాటశాలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం జోనల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు కె.మల్లికార్జున రావు మాట్లాడుతూ ప్రభుత్వం సంపాదిత సెలవు, పి.యఫ్ రుణాలు, ఇతర బకాయిలు నెలాఖరు లోపు చెల్లించాలని కోరారు ఈ సమావేశంలో జోనల్ బాధ్యులు ఏవి నారాయణ కనిగిరి మండలం బాధ్యులు కే రవిశంకర్ ఆర్ పవన్, బి రాము తదితరులు పాల్గొన్నారు. ఈ రోజు కనిగిరి మండలంలో సభ్యత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాతపాడు కంచర్ల వారి పల్లి లింగారెడ్డిపల్లి చింతలపాలెం చాకిరాల నాలుగవ వార్డు కనిగిరి పాఠశాలను సందర్శించడం జరిగింది.

పాలవెల్లువపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-పొన్నలూరు

మండలంలోని మాలపాడు గ్రామంలో శనివారం జగనన్న పాలవెల్లువ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు పిడిసిసి బ్యాంకు మేనేజర్ మృదుల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న పాలవెల్లువ పాడి రైతులకు తమ బ్యాంకు ద్వారా రుణాలు అందజేస్తామని అన్నారు. ఒక్కొక్క రైతుకు సుమారు రూ.1.60 లక్షల వరకు అందజేస్తామన్నారు. వడ్డీ 7శాతం పడుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె మాధవ, వైసిపి నాయకులు సిరిగిరి గోపాల్‌రెడ్డి, చౌటపాలెం పశువుల వైద్యులు డి శివరామకృష్ణ, వెలుగు సిసి మాధవరావు, రైతులు పాల్గొన్నారు.

డిఎస్‌పీ విచారణ

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

పెద్ద దోర్నాల ఎంఇఒ బి మస్తాన్ నాయక్, ఉపాధ్యాయుడు సుధాకర్ మధ్య ఘర్షణలు జరిగి ఇరువర్గాలపై కేసులు నమోదైన నేపథ్యంలో శనివారం మార్కాపురం ఇన్‌చార్జి డీఎస్‌పీ కేశవ శ్రీనివాసరావు ఎంఈఓ మస్తాన్ నాయక్‌ను విచారించారు. అలాగే రామచంద్రకోట పాఠశాల ఉపాధ్యాయులను కూడా విచారించారు. అనంతరం మార్కాపురం వెళ్లి ఉపాధ్యాయుడు సుధాకర్‌ను విచారించారు. ఆయన వెంట దోర్నాల ఎస్ఐ అంకమ్మరావు ఉన్నారు.

25న ఒంగోలులో ధర్నా

ప్రజాశక్తి-సిఎస్‌పురం: అధికారంలోకి వచ్చిన వారంలో సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు ఇచ్చిన హామిని మరచి జిపిఎస్ అనే క్రొత్త విధానాన్ని ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలపై బలవంతంగా ప్రభుత్వం ప్రతిపాదించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగనున్న ధర్నా కార్యక్రమంలో వేలాదిగా ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఎపిటిఎఫ్ సిఎస్‌పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు, జెఎస్ ఆనంద్‌బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్‌రసూల్ పేర్కొన్నారు.

మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

ప్రభుత్వ పుస్తకాల గోదాములో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్థానిక త్రోవగుంట ప్రభుత్వ పుస్తకాల గోదాములో శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. షార్ట్ సర్క్యూట్‌తో గోదాములో నిల్వ ఉన్న పుస్తకాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ అగ్ని ప్రమాదంలో రూ.40 వేల విలువైన పుస్తకాలు, యూనిఫారం కాలిపోయాయి. అదనపు జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాసరెడ్డి వివరాల మేరకు.. త్రోవగుంట ప్రభుత్వ పుస్తకాల గోదాములో మధ్యాహ్నం 1.30 గంటలకు అగ్ని ప్రమాదం జరిగిందని ఫోన్ రాగానే తమ సిబ్బంది అక్కడకి చేరుకున్నారన్నారు. ఈ గోదాములో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని, తాము సకాలంలో స్పందించి నిల్వ ఉన్న పుస్తకాలకు మంటలు అంటుకోకుండా ఆర్పి వేశామన్నారు. సుమారు రూ.40 వేలు ఆస్తి నష్టం జరిగినట్లు భావిస్తున్నా మన్నారు. సకాలంలో స్పందించటంతో పెను ప్రమాదం తప్పిందని తెలిపారు. సంఘటనా స్థలాన్ని జిల్లా విద్యా శాఖాధికారి విఎస్ సుబ్బారావు సందర్శించి అగ్ని ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి సంబంధించిన పుస్తకాలు పంపిణీ చేశామని తెలిపారు. గత ఏడాది మిగిలిపోయిన పుస్తకాలు, యూనిఫారం, బూట్లు మాత్రం కొద్దిగా కాలిపోయాయన్నారు. సకాలంలో స్పందించిన అగ్నిమాపక అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు గేదె మృతి

ప్రజాశక్తి-పంగులూరు

పిడుగు పాటుకు పాడి గేదె మృతి చెందిన ఘటన మండలంలోని ఆరికట్లవారిపాలెం గ్రామంలో శనివారం జరిగింది. గ్రామానికి చెందిన మాగులూరి వెంకట సుబ్బారావు తన దినచర్యలో భాగంగా గేదెలను తోలుకొని చందలూరు వైపు వెళ్లగా ఒక్కసారిగా ఉరుములతో కూడిన వర్షం మొదలైంది. ఈ సమయంలో పాడి గేదెపై పిడుగు పడడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న కల్వరిపాలెం సచివాలయం వెటర్నరీ అధికారి నాయక్ ఘటనా స్థలాన్ని చేరుకొని వివరాలు సేకరించారు. మృతి చెందిన గేదె సుమారు లక్ష రూపాయలు ఉంటుందని రైతు వెంకట సుబ్బారావు తెలిపారు.

కాలువలోకి దూసుకెళ్లిన పాఠశాల బస్సు

పంట కాలువలోకి పాఠశాల బస్సు

ప్రజాశక్తి-కారంచేడు

మండలంలోని జరుబులవారిపాలెం గ్రామ శివారులో ఇంకొల్లుకు చెందిన ఒక ప్రైవేటు విద్యా సంస్థకు చెందిన బస్సు పంట కాలువలోకి దూసుకొనిపోయి ఐదుగురు విద్యార్థులకు స్వల్ప గాయాలు అయ్యాయి. గ్రామస్తులు చెప్పిన వివరాలు ప్రకారం ఇంకొల్లులోని ఒక ప్రైవేటు విద్యా సంస్థకు చెందిన బస్సు ప్రతిరోజు ఉదయం పూసపాడు నుంచి బయలుదేరి తిమిడితపాడు, కేశవరపాడు, జరుబులవారిపాలెం మీదుగా ఇంకొల్లుకు చేరుతుంది. అయితే శనివారం పరిమితికి మించిన విద్యార్థులు ఆ బస్సులో ఉండటం వలన అదనపులోడు ఎక్కువ అవ్వటం వల్ల ఈ బస్సు అదుపుతప్పి పంట కాలువలోకి దూసుకుపోయిందని చెప్తున్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కళాశాల కోసం ఎస్ఎఫ్ఐ వినతి

ప్రజాశక్తి-కొల్లూరు

జివిఎస్ఆర్అండ్ఎఎన్ఆర్ జూనియర్ కళాశాలను ఎయిడెడ్ కళాశాలగా అనుమతి ఇవ్వాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషాకు వినతి పత్రం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు వరుణ్‌మదన్ మాట్లాడుతూ సిఎం జగన్‌రెడ్డి ఎయిడెడ్ విద్యాసంస్థలను పూర్తిగా రద్దు చేయాలని ఉద్దేశంతో జీవో నెంబర్ 45 తీసుకుని రావడం ద్వారా 2020లో ఈ కళాశాలలో పనిచేస్తున్న ఎయిడెడ్ లెక్చరర్లు ప్రభుత్వ పరిధిలోకి వెళ్లిపోవడంతో ప్రవేటు కళాశాలగా మారిపోయింది. దీంతో పేద విద్యార్థులకు ప్రభుత్వ చదువు దూరమైందని తెలిపారు. ప్రభుత్వ కళాశాల లేకపోవడంతో వేల రూపాయల ఖర్చు చేసుకొని దూర ప్రాంతాలకు వెళ్లి చదువు కుంటున్నారని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బొనిగల సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులకు ఏదో చేస్తున్నామని గొప్పలు చెపుతుందని, ఆచరణలో అలా లేదని అన్నారు. వినతి పత్రం అందించిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు ఉన్నారు.

సిపిఎస్ రద్దు చేయాలని ఉపాధ్యాయుల నిరసన

సిపిఎస్ రద్దు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-అద్దంకి

వైసిపి అధికారంలోకి వచ్చిన వారంలో సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ అమల్లోకి తీసుకువస్తామని చెప్పిన ప్రభుత్వం నేడు సిపిఎస్ రద్దు చేయకపోగా జిపిఎస్ అనే కొత్త బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ ఫ్యాప్టో ఇచ్చిన పిలుపుమేరకు శనివారం ప్రభుత్వ ఉపాధ్యాయులు తహశీల్దార్ కార్యాలయ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ బాపట్ల జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జగన్నాథం బాబూరావు మాట్లాడుతూ సిపిఎస్ విధానం అనేది సగటు ఉద్యోగికి నష్టం చేసేదిగా ఉన్నందున్నారు. దీనిని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా నాయకులు కంకణాల శ్రీనివాసరావు, మాలాది నాగరాజు, రమేష్, యుటిఎఫ్ నాయకులు రామారావు, బి పూర్ణచంద్రరావు, కందుల గంగాధర్, సీపీఎస్ సంఘ నాయకులు దామ నాగేశ్వరావు, మారెడ్డి రమణారెడ్డి, అనాలా శ్రీనువాసరావు, యూటీఫ్ సీనియర్ నాయకులు సోమేపల్లి హనుమంతరావు, ఎం సర్వేశ్వరరావు, గోగుల కోటేశ్వరరావు, కె కోటేశ్వరరావు, బ్రహ్మం, సాంబశివరావు పాల్గొన్నారు.



ఉపాధ్యాయిని సన్మానిస్తున్న ఎంఇఒ వస్రాంనాయక్

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఉపాధ్యాయ వృత్తిలో ఉత్తమ ప్రతిభ కనపరిచి విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని ఎంఇఒ సిహెచ్ వస్రాం నాయక్ అన్నారు. జొన్నతాళి పాఠశాలలో గత 6 సంవత్సరాలుగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు గోపాల్ నాయక్, మస్తానరావు, ఆసియా బేగం, సుజాతను శనివారం ఘనంగా సన్మానించారు. కె ప్రేమలత, సిఆర్పి జి రమేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

27న విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా ధర్నా

ప్రజాశక్తి - రేపల్లె

విద్యుత్ చార్జీలు పెంపును నిరసిస్తూ సెప్టెంబరు 27న కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాలో ప్రజలు పాల్గొనాలని వామపక్ష పార్టీల నేతల తెలిపారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో వామపక్ష పార్టీల ఉమ్మడి సమావేశం శనివారం నిర్వహించారు. సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్, సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి జి బాలాజీ, సిపిఐ నాయకుల పి నాగంజ నియేలు, సీపీఐ ఎంఎల్ నాయకులు పి ఈశ్వరరావు, సిపిఎం నాయకులు కె రమేష్ మాట్లాడారు. విద్యుత్ బిల్లులు చూస్తుంటే ప్రజలకు షాక్ కొట్టినట్లు ఉంటుందని అన్నారు. పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం సర్దుబాటు చార్జీల పేరుతో పెద్ద మొత్తంలో విద్యుత్ బిల్లులు పెంచిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు విద్యుత్ షాకులు ఇస్తున్నాయని అన్నారు. గత సంవత్సరం కరెంట్ చార్జీలు పెంచి

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు మణిలాల్

రూ.1400కోట్ల భారం మోపిం దని, రకాల వివిధ స్లాబులు మార్చివేశారని, ప్రజలు కళ్ళు కప్పి గత పది సంవత్సరాలు నుంచి వాడుకున్న కరెంటు బిల్లులు కట్టి నప్పటికి మళ్లీ సర్దుబాటు పేరుతో జనం నెత్తిన రూ.6000కోట్ల భారం వేశారని అన్నారు. ఈ నాలుగేళ్లలో వైసీపీ రూ.25వేల కోట్ల విద్యుత్ ఛార్జీలను ట్రూఅప్ పేరుతో వసూలు చేసిందన్నారు.

రాఘవులు ఆశయాలను సాధిద్దాం : రమాదేవి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెద్దపులి పంచాయతీలోని కోళ్లపాలెంకు చెందిన సిపిఎం సానుభూతిపరుడు చీకటి రాఘవులు గత 3రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి రమాదేవి, జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య శనివారం రాఘవులు కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ రాఘవులు తుది శ్వాస విడిచే వరకు పార్టీ సానుభూతిపరుడుగా ఉన్నారని అన్నారు. లంక భూముల భూ పోరాటంలో ముఖ్యపాత్ర పోషించారని అన్నారు. కార్యక్రమంలో

సిపిఎం రాఘవులు కుటుంబాన్ని పరామర్శిస్తున్న రమాదేవి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్, నాయకులు మురుగుడు సత్యనారాయణ, జి నాగరాజు, బి సుబ్బారావు, నాగమల్లేశ్వరరావు ఉన్నారు.

నాటకరంగంలో బాపట్లది సుస్థిర స్థానం

ప్రజాశక్తి - బాపట్ల

నాటక రంగంలో తొలి పద్మశ్రీ పురస్కారాన్ని అందుకొని జాతీయస్థాయిలో స్థానం నరసింహారావు బాపట్ల కీర్తి బావుటా ఎగురవేశారని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. 4దశాబ్దాల పాటు తెలుగు నాటక రంగంలో స్థానం, ప్రస్థానం పదిలం చేశారని అన్నారు. స్థానం నరసింహారావు 120వ జయంతి సందర్భంగా పురపాలక ఉన్నత పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శనివారం ఘన నివాళి అర్పించారు. స్త్రీ పాత్ర పోషణలో నరసింహారావుది అద్వితీయ స్థానమని అన్నారు. ప్రజల అభిమానాన్ని పొందారని అన్నారు. ఎన్నో పురస్కారాలు ఆయనను వివరించాయని అన్నారు. స్త్రీల సహజ సిద్ధమైన హొయలు, సిగ్గు, బులి బులి ఏడ్పులు, అలక వంటి లక్షణాలను ప్రదర్శించడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. స్త్రీ పాత్రలో ఆయన అభినయానికి స్త్రీలే ఆశ్చర్యపడే విధంగా నటనా

నరసింహారావుకు నివాళి అర్పిస్తున్న సాయిబాబు

కౌశల్యంతో ప్రదర్శించేవారని చెబుతుంటారు. ఆయన బాపట్ల వాసి కావడం మనందరికీ గర్వకారణమన్నారు. బాపట్ల బోర్డు స్కూల్లో ఆయన విద్యాభ్యాసం చేశారని గుర్తు చేశారు. అందువల్లే ఫోరమ్ ఆయన నివసించిన వీధికి స్థానం నరసింహారావు వీధిగా నామకరణ చేశామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాజశ్రీ, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, నరసింహారావు, పూర్ణశంకరరావు పాల్గొన్నారు.

పోషకాహారం పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ సూరగాని లక్ష్మి

పోషకాహారంతో మంచి ఆరోగ్యం

ప్రజాశక్తి - చీరాల

అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన మంచి ఆరోగ్యం లభిస్తుందని కౌన్సిలర్ సూరగాని లక్ష్మి అన్నారు. పేరాల 5వ వార్డు కరణంవారి వీధి, గోలివారి వీధి అంగనవాడి కేంద్రంలో పోషకాహర మాసోత్సవంలో నిర్వహించారు. ఐటిసి బంగారు భవిష్యత్తు ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పీడీ కె ఉమా, ఐటిసి మేనేజర్ విజయలక్ష్మి మాట్లాడారు. రెడ్ ఇండియా కార్యక్రమంలో భాగంగా 8రకాల ఉడెన్ మెటీరియల్‌ను అంగన్వాడీ కార్యకర్తలుకు అందజెశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ విపిజి తబిత, ఐటిసి ప్రతినిధులు సురేష్, రేవతి, త్రివాణి, పుష్పలత, సుప్రియ, కె అనిత, అంగన్వాడీ కార్యకర్తలు ఆర్ నాగలక్ష్మి, ఎన్ మాధవి పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జడ్జి జి వాణి

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - బాపట్ల

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి జి వాణి అన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో శనివారం జరిగిన న్యాయ అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడారు. విద్యార్థినిలు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే భవిష్యత్తులో కుటుంబంలో అందరికీ న్యాయంపై అవగాహన కలిగించగలుగుతారన్నారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి రుక్మిణి మాట్లాడుతూ సమాజంలో మారుతున్న పరిణామాల దృష్ట్యా ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సదస్సుకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు భీమా లీలాకృష్ణ అధ్యక్షత వహించారు. సదస్సులో సీనియర్ న్యాయ వాదులు బండి రామ్మూర్తి నాయుడు, ఊట్ల రామారావు, సిహెచ్ రామాంజనేయులు, ఎస్ఐ రఫీ, డాక్టర్ సందీప్, కళాశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ మూర్తి పాల్గొన్నారు.

స్వచ్ఛత ర్యాలి చేస్తున్న అధికారులు

స్వచ్ఛతే హి సేవా ర్యాలీ

ప్రజాశక్తి - కారంచేడు

గ్రామంలో శ్వచ్ఛతే హీ సేవ కార్యక్రమంపై అవగాహన ర్యాలీ శనివారం నిర్వహించారు. ఈనెల 15నుంచి అక్టోబర్ రెండు వరకు కార్యక్రమం జరుగుతుందని ఈఓఆర్‌డి ఆర్ రమేష్ బాబు చెప్పారు. వీధులను శుభ్రం చేయాలని అన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన, పారిశుద్ధ సిబ్బందికి బీమా, నవరత్నాలు ప్రతి కార్మికునికి జీరో అకౌంట్ బ్యాంకు ద్వారా తీయించడం తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలు వీదుల్లో చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు. ర్యాలీలో కారంచేడు పంచాయతీ కార్యదర్శి కె అంజయ్య పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న అధికారులు

మొక్కలు నాటాలి

ప్రజాశక్తి - నిజాంపట్నం

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పెంచాలని మత్స్యశాఖ ఏడీఎఫ్ సైదా, ఎఫ్‌డీఒ పి సాయి సందీప్ అన్నారు. కార్యాలయం ఆవరణలో శనివారం మొక్కలు నాటారు. పర్యావరణ సమతుల్యత, వాతావరణ కాలుష్య నివారణకు మొక్కలు నాటటం ఎంతో అవసరమని చెప్పారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎలాంటి రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ పద్ధతిలో వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలని ఐసి ఆర్‌పిఎస్, ఎన్ఎఫ్ఏ బివి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కోనేటిపురంలో శనివారం మినీ సమావేశం నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకంతో అనేక వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ఆకులు, కాయలతో కషాయం తయారు చేసుకుని పంటలు పండిస్తే ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో ఐలవరం, కోనేటిపురం క్లస్టర్ల ఐసిఆర్పీలు డి ఝాన్సీ రాణి, గుర్రం పాండురంగారావు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏవివి హై స్కూల్ ఆవరణలో ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శిఖరం ఫణి రాజ శయన్, వై ఉషారాణి తెలిపారు. ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేస్తామని తెలిపారు. మెదడు, నరాలు, వెన్నెముక, గుండె, ఎముకలు, కీళ్ల వైద్యనిపుణులు పరీక్షలు చేస్తారని తెలిపారు. గుంటూరు, చీరాల లైఫ్ హాస్పిటల్ సౌజన్యంతో శిభిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

యూనివర్శిటీకి నిధులు కేటాయించకపోవటం దారుణం ● పాదయాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రజా సమస్యలు పరిష్కరించటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సిపిఎం పోరుబాట - పాదయాత్ర చివరి రోజు పేర్నమిట్టలో పాదయాత్ర బృందాన్ని ఆయన కలిశారు. పాదయాత్రలో పాల్గొన్న 10 మంది జిల్లా కార్యవర్గ సభ్యులతో ఆయన పాదయాత్రలో వచ్చిన సమస్యలపై చర్చించారు. పేర్నమిట్ట నుంచి ఒంగోలు కలెక్టరేట్ వరకు పాదయాత్ర బృందంతో కలిసి ఆయన నడిచారు. పేర్నమిట్ట వద్ద ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం బోర్డును చూసి యూనివర్శిటీ పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వి శ్రీనివాసరావు

పాటలు పాడుతున్న ప్రజానాట్యమండలి కళాకారులు

డెయిరీ వద్ద పాదయాత్ర బృందం

మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో ఆంధ్రకేసరి యూనివర్శిటీ ఏర్పాటు చేసినా అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయించకపోవటం దుర్మార్గమన్నారు. ఉన్నత చదువుల కోసం జిల్లా విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లటం శోచనీయమన్నారు. ఆంధ్రకేసరి యూనివర్శిటీకి అవసర మైన నిధులు రాబట్టేందుకు జిల్లా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. పీర్లమాన్యం వద్ద సిపిఎం పాదయాత్ర బృందాన్ని స్థానికులు కలిసి ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శికి వినతిపత్రం ఇచ్చారు. ఒంగోలు డెయిరీని చూసి చలించిపోయిన ఆయన మాట్లాడుతూ ఒంగోలు డెయిరీని జిల్లా రైతులు పాలు పోసి పెంచారని, గత ప్రభుత్వం డెయిరీని మూత వేసిందన్నారు. వైసిపి ప్రభుత్వం ఒంగోలు డెయిరీని అమూల్ సంస్థకు అప్పగించిందన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఒంగోలు డెయిరీని పునరుద్ధరించి

పాదయాత్రీకులకు ఘన స్వాగతం

పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. అనంతరం పాదయాత్ర బృందానికి ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద సిపిఎం శ్రేణులు పూల వర్షం కురిపించారు. కోలాటంతో విద్యార్థులు స్వాగతం పలికారు. వామపక్షాల నేతలు సిపిఎం పాదయాత్ర బృందానికి స్వాగతం పలికారు. తరువాత సిపిఎం పోరుబాట - పాదయాత్ర ఫ్లైఓవర్ నుంచి ఒంగోలు కలెక్టరేట్ వరకు సాగింది. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జాలా అంజయ్య, వై సిద్ధయ్య, పాదయాత్ర బృంద సభ్యులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, వెల్లంపల్లి ఆంజనేయులు, కె.మాల్యాద్రి, డికెఎం రఫీ, కంకణాల రమాదేవి, పి కల్పన, వి బాలకోటయ్య, బి రఘురామ్, సిహెచ్ వినోద్, సిపిఎం నేతలు పాల్గొన్నారు.

రాక్షస పాలనకు చరమగీతం పాడాలి: డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

రాష్ట్రంలో రాక్షస పాలనకు చరమగీతం పాడాలని టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో శనివారం తెలుగు దేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని, ఏ తప్పూ చేయని చంద్రబాబుపై కక్షకట్టి అక్రమంగా అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ మహాత్మా న్యాయం ఎక్కడ అంటూ గాంధీజీ చిత్రపటాలు, ప్లకార్డులతో టీడీపీ శ్రేణులు అర్ధనగ్నంగా వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమాలకు తాము సైతం బాబుతో అంటూ అధిక సంఖ్యలో తరలి వచ్చి చంద్రబాబుకు మద్దతు పలికారు. చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ 11వ రోజు జరిగిన సామూహిక రిలే నిరాహారదీక్షకు హెచ్‌ఎంపాడు మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, హెచ్‌ఎంపాడు మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకుడు వివిఆర్ మనోహరరావు, టౌన్ తెలుగు యువత అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఈ నిరసన దీక్షకు సంఘీభావంగా పాల్గొన్నారు. చంద్రబాబును అక్రమ అరెస్టు చేస్తే దేశ విదేశాల్లో సైతం ముక్తకంఠంతో వ్యతికిస్తున్నారంటే చంద్రబాబు ఎంత గొప్ప దార్శినికుడో అర్థం చేసుకోవచ్చని అన్నారు. దీక్షకు హాజరైన వారు బాబుతో నేను అంటూ 92612 92612 నంబర్ కు మిస్డ్ కాల్ చేసి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు మద్దతుగా రాసిన పోస్టు కార్డులను పోస్టు బాక్స్‌లో వేశారు. ఈ నిరసన దీక్షలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి, రఘునాథ కాశిరెడ్డి, ఐటీడీపీ రాష్ట్ర నాయకుడు బ్రహ్మం గౌడ్, నియోజకవర్గ తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గాయం రామిరెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్వ రంగసాయి, మండల తెలుగు రైతు అధ్యక్షుడు కందుల వెంకట సుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాలసాని కోటయ్య, కూడలి దశరథ, సీనియర్ నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు, కోటపాటి శేషయ్య, చీకటి వెంకట సుబ్బయ్య, కూడలి రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: వైసిపి ప్రభుత్వ కుంభకోణాల నుంచి

కనిగిరిలో అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలుపుతున్న టిడిపి శ్రేణులు

ప్రజలను దారి మళ్లించేందుకే టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించినట్లు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. రాష్ట్రంలో భయానక వాతావరణం సృష్టించి అరాచక పాలన చేస్తున్నారని వైసిపి ప్రభుత్వంపై ఆయన విరుచుకుపడ్డాడు. చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ యర్రగొండపాలెంలోని యూనియన్ బ్యాంక్ ఎదుట చేపట్టిన దీక్షలు శనివారం పదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దోచుకోవటమే పనిగా పెట్టుకున్న జగన్‌రెడ్డి తాను చేసిన ఇసుక, మద్యం, గంజాయి స్కామ్‌లను పక్కదారి పట్టించేందుకే ఎలాంటి ఆధారాలు లేకున్నా అధికారాన్ని అడ్డం పెట్టుకొని చంద్రబాబును ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. బీసీల సంక్షేమానికి టిడిపి పెద్దపీట వేస్తే, వైసీపీ ప్రభుత్వం వెన్నుపోటు పొడిచి చేతివృత్తుల వారిని రోడ్డుపాలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్, నాయకులు డాక్టర్ మన్నె రవీంద్ర, చేకూరి సుబ్బారావు, ఏరువ మల్లికార్జునరెడ్డి, కామేపల్లి వెంకటేశ్వర్లు, శనగా నారాయణరెడ్డి, చిట్టేల వెంగళరెడ్డి, షేక్ మస్తాన్‌వలి, షేక్ ఇస్మాయిల్, షేక్ వలి, గురిజేపల్లి జిలాని, తోటా మహేష్ నాయుడు, షేక్ జిలాని, చేకూరి ఆంజనేయులు, వడ్లమూడి లింగయ్య, గోళ్ల సుబ్బారావు, మెడబలిమి అచ్యుతరావు, లక్ష్మయ్య యూసుఫ్, షేక్ జిలాని, ప్రసాద్, మంత్రూ నాయక్, చెవుల అంజయ్య, షేక్ మాబు, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

మార్కాపురం: వైసిపి ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలు వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడాన్ని అడ్డుకోలేదని టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. చంద్ర బాబు అరెస్ట్‌కు నిరసనగా స్థానిక తర్లుపాడు రోడ్డు లోని కరెంటు ఆఫీసు ఎదురుగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. శనివారం నాటి రిలే దీక్షలో ఎస్సీ సామాజికవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ తమ నాయకుడు చంద్రబాబు అరెస్ట్ అక్రమమేనన్నారు. వైసిపి పాలనను ఎండగతున్నందునే ఈ అరెస్టులకు తెరలేపారన్నారు. ఎస్సీలకు చంద్రబాబు ఎంతో మేలు చేశారన్నారు. చంద్రబాబుకు కష్టం రావడంతో ఆ వర్గం అంతా నేడు అండగా నిలిచినందులకు అభినందించారు. చంద్రబాబును ఏ వర్గంలోనూ మర్చిపోరన్నారు. రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబు కడిగిన ముత్యంలా జైలు నుంచి బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దీక్షాపరులు సైకో పోవాలి... సైకిల్ రావాలి, చంద్రబాబును విడుదల చేయాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు కాబడిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు క్షేమంగా విడుదల కావాలని కోరుతూ హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మీ వెంటే మేమున్నామని ముద్రించిన పోస్ట్ కార్డులపై సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా సానికోమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ ఖండించారు. అనంతరం కనిగిరి అమరావతి గ్రౌండ్లో హనుమంతునిపాడు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అనుబంధ సంఘాలు అందరూ నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి గాయం తిరుపతిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, గంజి రమేష్ రెడ్డి, మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, సర్పంచులు సాని కొమ్ము బ్రహ్మారెడ్డి, తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బారెడ్డి, బాలయ్య, కోటపాటి శేషయ్య, మువ్వా రంగసాయి, బ్రహ్మంగౌడ్, కుడాలి దశరథ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చీమకుర్తి: మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో 9వ రోజు నిరాహారదీక్షలు కొనసాగాయి. శనివారం జరిగిన కార్యక్రమంలో దీక్షలలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఆడకస్వాములు, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్యచౌదరి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మన్నం ప్రసాద్, గొల్లపూడి సుబ్బారావు, జి రాఘవరావు, కాట్రగడ్డరమణయ్య, మద్దినేనిహరిబాబు, కె బుజ్జి, వేల్పుల శ్రీను, రావిపాటి శ్రీను, ఉన్నం సుబ్బారావు, కె గంగాధరరావు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి సూచనలు ఇస్తున్న మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

సిబ్బంది సమయపాలన పాటించాలి

- మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

ప్రజాశక్తి-కనిగిరి

సచివాలయాల సిబ్బంది సమయపాలన పాటించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం కనిగిరి పట్టణంలోని 3వ వార్డు సచివాలయాన్ని మున్సిపల్ చైర్మన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయాల్లోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సీఎం జగన్మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారని, సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది బాధ్యతగా పనిచేసి ప్రజలకు సత్వర సేవలను అందించాలన్నారు. సచివాలయాల నుంచి బయట కార్యాలయ పనిపై విధులు నిర్వహించాల్సి వెళ్లేటప్పుడు సంబంధిత మూమెంట్ రిజిస్టర్‌లో వివరాలు తెలిపి సంతకం చేయాలన్నారు. సచివాలయాల్లో ప్రజలకు అందే సేవలు, ఎంత సమయంలో వాటిని పరిష్కరిస్తామో తెలుపుతూ విధిగా నోటీసు చార్టులో ఉంచాలని అన్నారు. సకాలంలో విధులకు హాజరవుతూ ప్రజలను సచివాలయాల చుట్టూ తిప్పుకోకుండా త్వరితగతిన వారి సమస్యల పరిష్కారానికి సిబ్బంది కృషి చేయాలని అన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ప్రజాశక్తి-కనిగిరి

స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా కనిగిరి మున్సిపాలిటీ 18వ వార్డు పరిధిలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు పిల్లలతో అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు స్కూల్‌లోని పిల్లలతో మాట్లాడుతూ మన పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేని యెడల అనారోగ్యాలకు గురి అవుతామని అన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని, చెత్త బుట్టలను వాడాలని సూచించారు. ఇలా చేయటం వలన మనం కానీ, మన భావితరాలు కానీ ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, మున్సిపల్ శానిటరీ సెక్రెటరీ కేశవ, సచివాలయ శానిటరీ సెక్రెటరీ మాలకొండయ్య, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా రిజిస్ట్రార్

పైలెట్ ప్రాజెక్టు విజయవంతం

ప్రజాశక్తి-పొదిలి

రిజిస్ట్రేషన్‌ల విభాగంలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కార్డ్ 210 పైలెట్ ప్రాజెక్టు విజయవంతం అయిందని జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర అన్నారు. శనివారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆయన సాధారణ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు పట్ల ప్రజలు కూడా సంతృప్తికరంగా ఉన్నారని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానం అమలు అవుంతుందన్నారు. ఈ ప్రక్రియ వల్ల రిజిస్ట్రేషన్ అత్యంత వేగంగా ఉంటుందని గంటలతరబడి వేచి చూడాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ విధానంపై ఎటువంటి అపోహలు పడవల్సిన పనిలేదని అరగంటలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అయ్యి ఒరిజినల్ కాపీలతో సహా క్రయవిక్రయదారులు పొందవచ్చన్నారు. స్థానిక పొదిలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా రిజిస్ట్రార్ ఉపేంద్ర సాధారణ తనిఖీ నిర్వహించారు. రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య

మెస్‌ఛార్జీలు రూ.3 వేలకు పెంచాలి

ప్రజాశక్తి- రేపల్లె

హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలు రూ.3వేలకు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య డిమాండ్ చేశారు. పట్టణంలోని వివిధ విద్యా సంస్థలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు. ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని అన్నారు. పుస్తకాలు లేకుండా ఎలా చదివి, మంచి మార్కులు ఎలా సాధించాలని ప్రశ్నించారు. గతంలో కాలేజీలో ఉన్న మధ్యాహ్న భోజన పథకం ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాలేజీలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రసాద్, నాగర్జున, రాకేష్ పాల్గొన్నారు.

హనుమోజిపాలెంలో నేత్రదానం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ఆరె సాంబయ్య

మండలంలోని హనుమోజి పాలెంలో 522వ నేత్రదానం చేశారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ పంచాయితి ఇఓ ఆరె సాంబయ్య (83) మృతి చెందారు. ఆమన మృతి సమాచారాన్ని కుటుంబ సభ్యులు రోటరీ అవయవ దాన కమిటీ సభ్యులకు తెలిపారు. దీంతో గుంటూరు శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు కార్నియాలను సేకరించారు. దాత భార్య అంజమ్మ, కుమార్తె జాగర్లమూడి ఉమాదేవి, మద్దిరాల అనిత, వెంకటేశ్వర రావును రోటరీ అవయవ దాన కమిటీ సభ్యులు సోమేపల్లి రామమోహనరావు, జెట్టి వెంకటేశ్వర్లు (స్వామి), రోటరీ క్లబ్ అధ్యక్షులు కరి కమలేశ్వరరావు, ట్రెజరర్ చుండి సాంబశివరావులు అభినందించారు.

ఆరోగ్యశ్రీ లబ్దిదారునితో మాట్లాడుతున్న డాక్టర్ అశోక్

ఆరోగ్యశ్రీతో పేదల వైద్యానికి భరోసా

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ఆరోగ్యశ్రీతో ఎంతో మంది లబ్ధి పొందుతున్నారని ఎపి ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యాదాల అశోక్ బాబు అన్నారు. లబ్దిదారుల ఇళ్లకు వెల్లి ఆరోగ్యశ్రీ సేవలు అందు తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. సంపూర్ణ ఆరోగ్యం కోసం వైసిపి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో ఇంటింటికి డాక్టర్ వెళ్ళి వైద్య సేవలు అందిస్తారని వివరించారు. ఆసుపత్రుల్లో ప్రభుత్వం అందిస్తున్న సేవల వివరించారు. రు.వెయ్యి కంటే ఎక్కువైన కర్చుగల వైద్యం ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత పొందవచ్చన్నారు. ఆరోగ్య శ్రీ సేవల్లో ఎలాంటి ఇబ్బందులున్నా తమ దృష్టికి తెస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట వైద్యాధికారి అంజలి, సిహెచ్ఓ కోటేశ్వరరావు ఉన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

ప్రజాశక్తి - అద్దంకి

గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపిపి అవిసిన జ్యోతి అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపిడిఒ దేవసేన కుమారి మాట్లాడారు. మండలంలో వైద్యం, విద్య, తాగునీరు, గృహ నిర్మాణం, హార్టికల్చర్, ఐసిడిఎస్ వివిధ విభాగాల అధికారులు ఆయాశాఖల్లో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ప్రజలకు అందించే సంక్షేమ పథకాలపై నివేదికలను చదివి వినిపించారు.

అంగన్‌వాడీల ధర్నాకు తరలిరావాలి

ప్రజాశక్తి - రేపల్లె

అంగన్వాడి వర్కర్స్ వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని ఈనెల 25న విజయవాడలో జరిగే ధర్నాకు తరలి రావాలని ఏపి అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ బాపట్ల జిల్లా అద్యక్షులు కె ఝాన్సీ కోరారు. ధర్నా వివరాలను తెలియజేస్తూ ప్రాజెక్ట్ సిడిపిఓకి వినతి పత్రం అందజేశారు. తెలంగాణా కన్న అదనంగా వేతనాలు ఇస్తామన్న హామీ అమలు చేయాలని కోరారు. తక్షణమే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీని అమలుచేయాలని కోరారు. మినీ సెంటర్లన్ని తక్షణమే మెయిన్ సెంటర్లుగా మార్చాలని కోరారు. మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. ఎఫ్ఆర్ఎస్, వివిధ రకాల యాప్‌లను రద్దు చేసి ఒక యాప్ ద్వారా విధులు నిర్వహించే విధంగా చేయాలని కోరారు. రిటైర్మెంట్ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ఆఖరి వేతనంలో 50శాతం పెన్షన్ ఇవ్వాలన్నారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలన్నారు. గ్యాసును ప్రభుత్వమే సరఫరా చెయాలన్నారు. పెండింగ్లో ఉన్న సెంటర్ అద్దెలు, 2017టిఎ బిల్లులు, ఇతర

సిడిపిఒకు వినతి పత్రం ఇస్తున్న అంగనవాడీ కార్యకర్తలు

బకాయిలు వెంటనే ఇవ్వాలన్నారు. ప్రతినెల 5వ తేదీలోపుగా సెంటర్లకు నాణ్యమైన సరుకులు అందించాలని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతు పక్క రాష్ట్రాలతో పోటీ పడే జగన్ సమస్యలు పరిష్కరించకుండా పోలీసులు ద్వార అక్రమ అరెస్టుల, నోటిసులు ఇచ్చి నిర్భంధం తగదన్నారు. నిర్భందం ప్రయోగిస్తే తగ్గిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ యూనియన్ పల్లపట్ల ప్రాజెక్ట్ కార్యదర్శి కె వాణి, నిర్మల జోతి, కె రత్నకుమారి, ఎన్ కృష్ణకుమారి పాల్గొన్నారు.

వైసిపిలో బయటపడ్డ గ్రూపుల పోరు

ప్రజాశక్తి- సంతమాగులూరు

అధికార వైసిపిలో విభేదాలు మండల పరిషత్ సమావేశం వేడికగా బహిర్గతమయ్యాయి. 17ఎంపీటీసీలు, జడ్పిటిసి, సర్పంచులు మొత్తం వైసిపినే గెలిచింది. సంతమాగులూరుకు చెందిన అట్ల చిన్నవెంకటరెడ్డి ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన సోదరుడు అట్లా పెద్ద వెంకటరెడ్డి వైసీపీ మండల కన్వీనర్‌గా ఉండి స్థానిక సంస్థలను ఏకపక్షం చేయడంలో ప్రభావం చూపారు. ఆ తర్వాత అట్లా చిన్న వెంకటరెడ్డి ఎంపీపీ పదవికి రాజీనామా చేశారు. ఆయన బలపరిచిన వ్యక్తినే తిరిగి ఎంపీపీగా ఎన్నుకున్నారు. పార్టీ బాధ్యతలను తెలుగుదేశం నుండి వైసీపీ పార్టీలో చేరిన చింతా రామారావుకు అప్పగించారు. అప్పటి నుండి పార్టీలో అసంతృప్తులు మొదలైనట్లు స్థానిక నేతలు చెబుతున్నారు. రూ.60లక్షలకుపైగా టిడిపి ప్రభుత్వం నాటి బిల్లులను మంజూరు చేశారు. వైసిపి ఇన్‌చార్జి కృష్ణ చైతన్య సహకరించారని అంటున్నారు. మండలంలో ఉన్న రూ.50లక్షల నిధులను ఎంపీటీసీలు చేసిన బిల్లులకు చెల్లించాలని మరో గ్రూప్ పట్టు

మండల పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

పడుతుంది. ఇన్‌ఛార్జి అనుమతి లేకుండా తీర్మానం చేయడంతో సమావేశానికి వచ్చిన కొందరు ఎంపిటిసిలు వెళ్లిపోయారు. టిడిపి గ్రూపు వారికే బిల్లులు చేస్తున్నారంటూ ఎంపీడీవో వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఉదయం 11 గంటలకు జరగాల్సిన సమావేశం మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత జరిగింది. ఆరుగురు సభ్యులతో సమావేశం ప్రారంభమైంది. మరో ముగ్గురు తర్వాత వచ్చి మధ్యలో వెళ్ళిపోయారు. నిన్నటి వరకు నివురు కప్పిన నిప్పులా ఉన్న అసంతృప్తులు బహిర్గతమయ్యాయి.

సాదాసీదాగా మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం సాదాసీదాగా జరిగింది. ఎంపీపీ డివి లలిత కుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు షేక్ సలీం వివిధ అంశాలపై అధికారులను ప్రశ్నించారు. సాక్షాత్తు అధికార పార్టీ నాయకులే అద్దె చెల్లించలేదని తాళాలు వేయటం పార్టీకే అవమానం అన్నారు. అద్దె చెల్లిచే విధంగా తీర్మానం చేస్తే తానే అద్దె భవనాన్ని అప్పగిస్తానని సూచించారు. సచివాలయ భవనం నిర్మాణానికి కేటాయించిన 550సిమెంట్ కట్టలు ఏమయ్యాయని ఏఈ రామచంద్రావును ప్రశ్నించారు. ఈ విషయంపై ఏఈ సమాధానాన్ని దాటవేశారు. కౌలు రైతు గుర్తింపు కార్డుల సమాచారాన్ని సమగ్రంగా అందించాలని కోరారు. సభ్యులు అడిగే ప్రతి అంశానికి అధికారులు పూర్తి సమాచారాన్ని ఇవ్వాలని

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి లలితకుమారి

ఎంపిపి అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఉదయ భాస్కరి, మండల ఉపాధ్యక్షులు కె పిచ్చేశాస్త్రి, ఎంపీడీవో గుమ్మా చంద్రశేఖర్, తాసిల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు, ఎంఈఓలు పులిలాజర్, నీలం దేవరాజ్, ఏవో మీరయ్య, ఇరిగేషన్ ఏఈ రవిబాబు, డ్రైనేజీ ఏఈ సువర్చల పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీలో నాగరాజుకు గోల్డ్ మెడల్

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

సింగపూర్‌లో 2022 డిసెంబర్‌లో నిర్వహించిన ఏషియన్ ఫోటో పెస్టివల్‌లో మండలంలోని ముత్తయపాలెంకు చెందిన ఫోటో గ్రాఫర్ పివిఎస్ నాగరాజు బంగారు పతాకాన్ని కైవసం చేసుకున్నారు. అవార్డు అందుకున్న విషయాన్ని విలేకరులకు శనివారం తెలిపారు. 3వేల ఫోటోల్లో మొదటి 40ఎంపిక చేయ గా తాను 24వ స్థానంలో ఉన్నట్లు తెలిపారు. ఆన్ లైన్ ఓటింగ్ ద్వారా ఎంపికకు ఓటు వేసి ప్రోత్సహించిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. పలువురు నాగరాజుకు అభినందనలు తెలిపారు. ఒక వృత్తిగా ఉన్న ఫోటోగ్రఫీని స్ఫూర్తిగా తీసుకొని ఒక కళగా భావిస్తు, భిన్నమైన ఫోటోలను తీయటమే ఇష్టంగా నాగరాజు మార్చుకున్నారు. ఫోటోగ్రఫీలో ఎన్నో అవార్డులు సాదించి బాపట్లకు కీర్తిని తెచ్చారు. తన ఫోటోల ద్వారా

ఫొటోగ్రఫీలో గోల్డ్‌మెడల్ అందుకున్న నాగరాజు

ప్రపంచవ్యాప్తంగా బాపట్లకు కీర్తి ప్రతిష్టలు తెచ్చారు. ఎపి ఫోటోగ్రఫీ అకాడమీ, ఆస్ట్రేలియా, యుఎస్ఎ, నేపాల్, సింగపూర్, ఫ్రాన్స్, కెనడా, చైనా, బంగ్లాదేశ్, న్యూజిలాండ్, కలకత్తా, బెంగళూరు, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్రాల అవార్డులు, ప్రశంసా పత్రాలు, 150వరకు అవార్డులు అందుకున్నారు.

మండల సమావేశంలో ఎంపిపి ప్రసన్న

సాదాసీదాగా సమావేశం

ప్రజాశక్తి - మేదరమెట్ల

మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. కుర్రవానిపాలెం సర్పంచ్ నాదెండ్ల దశరథ రామయ్య తమ గ్రామంలో దళిత మహిళకు పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వటం లేదని తెలిపారు. ఎందుకు మూడు నెలల నుండి పెండింగ్ పెడుతున్నారని తహాశీల్దారును ప్రశ్నించారు. చిన్న చిన్న విషయాలకు కూడా అధికారులు తిప్పించు కుంటున్నారని అన్నారు. సమావేశానికి ఎంపిపి సాదినేని ప్రసన్నకుమారి అధ్యక్షత వహించారు. ఎంపిడిఒ డి సురేష్ బాబు, తాసిల్దార్ సుశీల, ఎంఇఒ ఎల్ పున్నయ్య, ఎఒ శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ తుళ్లూరి వెంకట రమణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి బాబునాయక్

ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

ప్రజాశక్తి - అద్దంకి

విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత లక్ష్యం ఎంపిక చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని సీనియర్ సివిల్ జడ్జి బి బాబు నాయక్ అన్నారు. సింగరకొండ కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్‌పై న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం నిర్వహిం చారు. సదస్సుకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే జీవితం నాశనం అవుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వి మోహనరావు మాట్లాడుతూ కళాశాలలో క్రమశిక్షణ కలిగిన విద్యార్థినీ విద్యార్థుల ద్వారా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు పి ఉదయ భాస్కర్, కవి రామకృష్ణారావు, మహమ్మద్ రఫీ, ఎర్రమోతు రమేష్, గృహలక్ష్మి పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న జడ్జి నిషాద్‌నాజ్

ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులు చదువులను ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలి తాలు పొందుతారని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ నిషాద్ నాజ్ అన్నారు. స్థానిక శ్రీ గౌతమి డిగ్రీ కళాశాలలో శనివారం న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వ ర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిం చారు. క్రమశిక్షణతో ప్రణాళికాబద్ధంగా చదివి లక్ష్యాలను సాధించాలని సూచిం చారు. ఆకతాయిలు టీజింగ్‌కు పాల్పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ర్యాగింగ్ యాక్ట్, ఫోక్సో ట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్, 2వ పట్టణ సీఐ సోమశేఖర్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి రమేష్ బాబు, రిటైనర్ అడ్వొకెట్ టి సురేష్, పిఎల్‌విలు ఎస్‌డి మతీన్, షిలోహ్, ఆర్కే పాల్గొన్నారు.

11వ రోజుకు చేరిన టిడిపి దీక్షలు

- రేపల్లెలో మోకాళ్లపై నిరసన
- వేమూరులో పాల్గొన్న ఆనందబాబు
- కారంచేడులో ప్లేకార్డుల ప్రదర్శన

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా వేమూరు టిడిపి కార్యాలయంలో శనివారం 11వ రోజు నిరాహార దీక్ష కొనసాగింది. ఈ దీక్షలో మాజీ మంత్రి అక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబును విడిచి పెట్టేంత వరకు నిరసనలు కొనసాగు తాయని తెలియజేశారు. అనంతరం దీక్షాపరులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష నిర్వహింపజేశారు.

అద్దంకి : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో 11వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. దీక్షలకు బాపట్ల పార్లమెంటు మైనార్టీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి షేక్ మహబూబ్, బచ్చుల వాసు, ఎర్రాకుల రామాంజనేయులు, మద్ద ఆంజనేయులు, ప్రసాద్, కోటారి నాగేశ్వర రావు, షేక్ మదీనా, అద్దంకి వెంకటేశ్వర్లు, కోకిల శ్రీను, ఆర్ఎంపి శ్రీను, గోపి, రమణ, దీక్షలో కొనసాగారు.

రేపల్లె టిడిపి దీక్షలో యలవర్తి లక్ష్మి

చీరాల డిడిపి దీక్షలో ఎంఎం కొండయ్య

కుందారపు రామా రావు, చిన్న శ్రీనివాసరావు, శేఖర్ నిరసన కండువాలు వేసి దీక్షను ప్రారంభించారు. త్రిమూర్తులు, నాగిని రామకృష్ణ పాల్గొన్నారు.

రేపల్లె : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే దీక్షలు 10వ రోజుకు చేరాయి. ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన దీక్షల సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. నల్ల రిబ్బన్లు కట్టుకుని మోకాళ్ళపై నిరసన తెలిపారు. లైవ్ సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో యలవర్తి లక్ష్మి, జీపీ రామారావు, టి మల్లిఖార్జునరావు, సూర్యరాజు, చింతారావు, గౌరీ రామ కుమారి, వై ధర్మతేజ, వెనిగళ్ళ సుబ్రమణ్యం, నాగ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

చీరాల : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగి స్తున్నారు. దీక్షలలో బొగ్గుల పార్థసారథి, నిమ్మన పిచ్చయ్య, పింజల పోలయ్య, చింతా రామకృష్ణారావు, షేక్ సుభాని, గుత్తి వీర ప్రసాదరావు, మాచర్ల సాంబశివరావు, శంభుప్రసాద్, పేరిశెట్ల శ్రీహరిబాబు, పిచ్చుక వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

కారంచేడు : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ నిరసన దీక్షలు 15వ రోజుకు చేరింది. స్థానిక టిడిపి కార్యాలయంలో ఎఎంసి మాజీ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి ఆధ్వర్యంలో ప్లేకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంభంపాటి నరేంద్ర, పాతూరి ఆదిలక్ష్మి, పోతిన వెంకటేశ్వర్లు, రామచంద్రరావు, బొడవుల శివ, బోడావుల గన్, సుబ్బయ్య, యార్లగడ్డ శ్రీలక్ష్మి, పోతిని హైమవతి, కోడూరి చింపరమ్మ, పార్వతి, యార్లగడ్డ పద్మావతి, తాళ్లూరి అనిల్ కుమార్, కొల్లా భాస్కరరావు, విలేఖరి శీను, గద్దె సబ్బయ్య తెలిపారు.

నరేంద్ర వర్మ ఆర్థిక సాయం

ప్రజాశక్తి - బాపట్ల

మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు షేక్ అబ్రార్ కుటుంబానికి టిడిపి ఇన్చార్జి వేగేశన నరేంద్ర వర్మ రూ.లక్ష ఆర్థిక సహాయం చేశారు. ముస్లిం పెద్దల సమక్షంలో నగదు అందజేశారు. టిడిపి కోసం కష్టపడే అబ్రార్ వంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం విచారకరమని అన్నారు. ప్రతి కార్యకర్తకు టిడిపి అండగా ఉంటుందని అన్నారు.

అమృతపాణితో మాట్లాడుతున్న ఆమంచి

అమృతపాణితో ఆమంచి భేటీ

ప్రజాశక్తి - చీరాల

వైసిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణితో పర్చూరు వైసిపి ఇన్చార్జి ఆమంచి కృష్ణమోహన్ భేటీ అయ్యారు. స్థానిక మసీద్ సెంటర్లోని అమ్మ ఐ మల్టీస్పెషాలిటీ హాస్పటల్‌లో డాక్టర్ ఛాంబర్‌లో కొద్దిసేపు మాట్లాడుకున్నారు. ఇటీవల తాడేపల్లిలో విజయ సాయిరెడ్డిని కలవడానికి వెళ్ళిన డాక్టర్ అమృత పాణికి ఆమంచి ఎదురు పడగా పలకరించుకున్నారు. ఆ తర్వాత కొద్దికాలం స్థబ్ధతగా ఉన్నప్పటికీ తాజాగా వీరి కలయిక పట్టణంలో హాట్ టాపిక్ అయ్యింది. అయితే కంటి ఇన్ఫెక్షన్ రావటంతో చికిత్స కోసం కలిసినట్లు ఆమంచి అనుచరులు చెబుతున్నారు.

పనులు పర్యవేక్షిస్తున్న ఎంఎల్ఎ బలరాం

పనుల పరిశీలన

ప్రజశక్తి - చీరాల

పట్టణంలో అభివృద్ధి పనులను ఎంఎల్ఎ కరణం బలరామ కృష్ణమూర్తి ముంతావారి సెంటర్, మసీదు సెంటర్లలో జరుగుతున్న డ్రైనేజీ పనులను శనివారం పరిశీలించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా సత్వరమే పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయాలని అన్నారు. ఆయన వెంట మునిసపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, కౌన్సిలర్ మామిడాల రాములు, గుంటూరు ప్రభాకరరావు, బత్తుల అనిల్, కంప అరుణ్, గోలి జగదీష్, మున్సిపల్ డిఈ యేసయ్య, ఎఇలు, అధికారులు ఉన్నారు.

తూనికలు, కొలతల అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానికంగా ఉన్న బియ్యం షాపులపై జిల్లా పౌరసరఫరాల అధికారి విలియమ్స్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోతాలపై ఎంఆర్‌పి ధరలు లేకపోవడం, షాపు ముందు ధరల పట్టిక లేకపోవడం వంటి కారణాలతో మారుతి ట్రేడర్స్ షాపుకు రూ.10వేల అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. 26కేజీల వస్తాను తూకం వేస్తే 24కేజీల 600గ్రాములు మాత్రమే ఉన్నాయని తెలిపారు. బియ్యం నాణ్యతను పరిశీలించేందుకు శాంపిల్స్ సేకరించినట్లు చెప్పారు. ఈనెల 8న స్పందన ఫిర్యాదు అందినట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని దుకాణదారులను హెచ్చరించారు. గతంలో సూచించినప్పటికీ మార్పు రాక పోవడంతో తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చీరాల తూనికలు కొలతల అధికారి నాగేశ్వరరావు, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ బెగ్, ఎన్ఫోర్స్మెంట్ డిటి ఓంకారం పాల్గొన్నారు.

బియ్యం దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

ఆక్రమణల తొలగింపుపై బాధితుల ఆవేదన

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలోని సూర్యలంక రోడ్డు విస్తరణలో డ్రైనేజీపై ఉన్న కొందరు చిరు వ్యాపారులనే ఎందుకు తొలగిస్తున్నారని మునిసిపల్ అధికారులపై పలువురు చిరు వ్యాపారులు వాదనకు దిగారు. బాపట్ల - సూర్యలంక మార్గంలో పట్టణంలోని వ్యవసాయ కళాశాల ప్రహరీ గోడకు ఆనుకొని ఉన్న ఆక్రమణల తొలగింపుపై చిరు వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదే డ్రైనేజీలపై ఉన్న మరి కొందరిని ఎందుకు తొలగించడం లేదంటూ నిలదీశారు. రథం బజార్లో కొత్తగా ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లపైనే షాపులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. మున్సిపాలిటీకి పన్ను చెల్లిస్తున్నా కూడా తమనే ఎందుకు తొలగిస్తున్నారని అన్నారు. సమయం ఇవ్వకుండా ఉన్నఫలంగా ఖాళీ చేయించడం ఏమిటని ప్రశ్నించారు. సమయం ఇచ్చి తమకు ప్రత్యామ్నయం చూపాలని కోరారు.

ఆక్రమణల తొలగింపుపై అధికారులను ప్రశ్నిస్తున్న బాధితులు

ఘనంగా ఎన్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి - బాపట్ల

సేదా దృక్పథానికి ఎన్‌ఎస్‌ఎస్ సజీవ ఉదాహరణని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ వి శ్రీనివాసరావు అన్నారు. జాతీయ సేవా పథకం వ్యవస్థాపక దినోత్సవాన్ని కళాశాలలో ఘనంగా శనివారం నిర్వహించారు. మహాత్మా గాంధీ శత జయంతి సందర్భంగా 1969లో స్థాపించారని అన్నారు. ప్రతి విద్యార్థి ఎన్‌ఎస్‌ఎస్‌లో చేరడం ద్వారా ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని అన్నారు. వ్యవసాయ క్షేత్రంలో వరి నాటారు. కార్యక్రమంలో ఎం లత, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ కె శ్రీనివాసులు, షేక్ హసీనా భాను, ఎస్ రత్నకుమారి, జి శివనారాయణ, సి సంధ్యారాణి, టివి శ్రీధర్, ఎం రమాదేవి, వి జ్యోతి, ఎం రవిబాబు పాల్గొన్నారు.

బాపట్ల రూరల్: డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ వ్యస్థాపక దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వై రాధా మాట్లాడుతూ సాంకేతిక కళాశాలలో విద్యార్థి దశ నుంచే సేవా భావం, క్రమశిక్షణ, సమాజంపై అవగాహన కల్పించేందుకు ఎన్‌ఎస్‌ఎస్‌ను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి డాక్టర్ విమల బేర, కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ వివి సత్యనారాయణ, డాక్టర్ సిహెచ్ సోమేశ్వరరావు, కె సౌజన్య పాల్గొన్నారు.

వరినాట్లు వేస్తున్న విద్యార్థులు

సభ్యత్వ నమోదు చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతం చేసింది. ఈ మేరకు శనివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సభ్యత్వ నమోదు పుస్తకాలను సభ్యులకు అందజేశారు. ప్రతి ఉపాధ్యాయుడి నుంచి సభ్యత్వాన్ని నమోదు చేయాలని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి జరిగే పోరాటానికి ఈ సభ్యత్వం దోహద పడుతుందని అధ్యక్ష కార్యదర్శులు ఎం శ్రీనివాసరావు, వి సురేష్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే ఉపాధ్యాయులపై కక్ష కట్టి ఇచ్చిన హామీలను సైతం తుంగలో తొక్కిందని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి చేపట్టే ఉద్యమాలకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు.

వృద్ధాశ్రమంలో పుట్టిన రోజు వేడుకలు

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-పర్చూరు

మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ ప్రసన్నాల కుమార్తె మేఘనాథ్, జాహ్నవిల పుట్టినరోజు సందర్భంగా శనివారం మండలంలోని నూతలపాడు వృద్దుల ఆశ్రమములో 25 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలశెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ వృద్దులను గౌరవించడం, ఆదరించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ తిరుమల శెట్టి సీతారామయ్య, రినీక, మేఘనాథ్, ఖుషాల్, ఆశ్రయ వృద్దుల ఆశ్రమ నిర్వహకులు భవనం శ్రీనివాస్ రెడ్డి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న ఎరువులు దుకాణాలపై శనివారం భట్టిప్రోలు మండల వ్యవసాయ అధికారి గొల్లపోతు మీరయ్య ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో పల్లికోన గ్రామంలో గల వెంకట సాయి ట్రేడర్స్‌లో సరైన పత్రాలు లేకుండా నిలువచేసిన సుమారు రు.4,58,470 లక్షల విలువైన ఎరువులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా మీరయ్య మాట్లాడుతూ మండలంలో ఎరువుల దుకాణదారులు ప్రతి ఒక్కరు వారి దగ్గర ఉన్న ఎరువులకు సంబంధించి పత్రాలు, రికార్డులు సరిగ్గా ఉండాలని, స్టాకు రిజిస్టర్లు సైతం సక్రమంగా లేకపోతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెంకట సాయి ట్రేడర్స్ లో ఉన్న నిల్వలకు సంబంధించి సరైన పత్రాలు రికార్డులు చూపించేంతవరకు ఎలాంటి అమ్మకాలు చేపట్టరాదని సూచించారు. ఈయన వెంట ఆర్‌బికె విఎఎల్ ఉన్నారు.

మహిళామార్టులు దేశానికే ఆదర్శం

- జగనన్న మహిళా మార్ట్ ప్రారంభోత్సవంలో మంత్రి సురేష్
- ఇక్కడే సరుకులు కొంటాం.: బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

జగనన్న మహిళామార్ట్‌లు దేశానికే ఆదర్శమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో స్థానిక కొత్త కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న వంటవారికాలనీలో ఏర్పాటు చేసిన జగనన్న మహిళా మార్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా స్వయం సహాయక మహిళా సంఘాలతో నడిపే మార్ట్‌లు లేవని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలోనే మొదటిసారిగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇలాంటిమార్ట్‌లు గ్రామగ్రామాన రావాల్సిన అవసరం ఉందన్నారు. మార్ట్‌లు మాల్స్‌గా మారాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. మహిళల పక్షపాతిగా ఉంటూ ప్రతి పథకంలోనూ వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని

మహిళా మార్ట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సురేష్, బాలినేని, మాగుంట

పేర్కొన్నారు. అమ్మఒడి, జగనన్న చేయూత, జగనన్న తోడు పథకాలతోపాటు అనేక పథకాలు మహిళల కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఆకాంక్షతో ప్రభుత్వం వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. స్వయం సహాయక సంఘాలలో ఉన్న ఒక్కో మహిళ రూ.150 పోగేసి మార్ట్ ఏర్పాటు చేసుకోవడం ఎంతో శుభపరిణామమని చెప్పారు. తాను, తన కుటుంబసభ్యులు కూడా జగనన్న మహిళా మార్ట్‌లోనే సరుకులు కొనుగోలు చేస్తామని చెప్పారు. నగరానికి చెందిన కార్పొరేటర్లు, వారి కుటుంబాలు కూడా జగనన్న మహిళా మార్ట్‌లో సరుకులు కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. మెప్మాలోని రిసోర్స్ పర్సన్‌లకు త్వరలోనే ఒంగోలులో పంపిణీ చేయబోయే 25వేల ఇళ్ల పట్టాలలో ప్రాధాన్యత ఇస్తామని హామి ఇచ్చారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్థిరపడితే ఆకుటుంబాలు ఆనందంగా ఉంటాయని చెప్పారు. కలెక్టర్ ఎఎస్.దినేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ప్రతి పథకాన్నీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ తేళ్ల రవికుమార్ అధ్యక్షత వహించారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్మన్ శింగరాజు మీనాకుమారి, మెప్మా మిషన్ ఎండీ వి విజయలక్ష్మి, ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, మెప్మా సిటీమిషన్ మేనేజర్ కొండయ్య, కార్పొరేటర్లు బేతంశెట్టి శైలజ, తాడి కృష్ణలత, యనమల నాగరాజు, ఈదర వెంకట సురేష్ బాబు,చింతపల్లి గోపి, శాండిల్య, తదితరులు పాల్గొన్నారు.

'నిమజ్జనం'లో పోలీసు సూచనలు పాటించాలి

ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పోలీస్ శాఖ సేకరించిన గణాంకాల మేరకు జిల్లావ్యాప్తంగా 1071 వినాయక విగ్రహాలను భక్తులు ఏర్పాటు చేశారని, విగ్రహాల నిమజ్జనంలో పోలీస్ శాఖ సూచనలు, హెచ్చరికలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. సమస్యాత్మకమైన ప్రదేశాల వద్ద ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. వినాయక పందిళ్ళు, మండపాలను జిల్లా పోలీసు అధికారులు సందర్శిస్తూ కమిటీ సభ్యులకు వినాయక నిమజ్జన సందర్భంగా ఏటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలను గురించి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో వినాయకుని ప్రతిమలను నిమజ్జనం చేసే 188 ప్రదేశాలలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలలో సెప్టెంబర్ 22వ తేదీ వరకు మొత్తం 568 విగ్రహాలను నిమజ్జనం

తీరంలో పోలీసుల బందోబస్తు

చేయడం జరిగిందన్నారు. బాపట్ల జిల్లాలోని సూర్యలంక, వాడరేవు, రామాపురం బీచ్‌లలో జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా ఎక్కువసంఖ్యలో వినాయకుని విగ్రహాలు నిమజ్జనానికి తరలివచ్చే అవకాశం ఉంటుందన్నారు. సముద్రంలో నిర్దిష్ట లోతును గుర్తించి.. ఆ ప్రదేశాన్ని దాటి ఎవరు లోపలకి వెళ్లకుండా కర్రలు పాతి వాటికి ఎరుపు రంగు జెండాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రాష్ట్ర ఉత్తమ కలెక్టరేట్‌గా గుర్తింపు

ప్రకాశం భవనానికి ఐఎస్‌ఒ సర్టిఫికెట్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా ప్రధాన పరిపాలనా కేంద్రమైన ప్రకాశం భవనానికి విశిష్ట గుర్తింపు లభించింది. రాష్ట్రంలోనే ఉత్తమ కలెక్టరేట్ గా ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్‌ఒ) సర్టిఫికెట్ దక్కింది. డాక్యుమెంటేషన్, మోనిటరింగ్ సిస్టం, ఫైల్స్ మేనేజ్‌మెంట్, సమస్యల పరిష్కారం (గ్రీవెన్స్ రెడ్రస్సల్), మానవ వనరుల నిర్వహణ కేటగిరీలకు సంబంధించి కలెక్టరేట్‌లో అవలంబిస్తున్న విధానాలకు గాను ఈ అరుదైన గుర్తింపు వచ్చింది. కలెక్టర్‌గా దినేష్ కుమార్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయా అంశాలపై ప్రత్యేక దష్టి పెట్టారు. ఈ నేపథ్యంలో గత నెల 29వ తేదీన ఐఎస్‌ఒ ప్రతినిధులు కలెక్టరేట్‌ను సందర్శించారు. ఈ ఐదు కేటగిరీలలో అవలంబిస్తున్న విధానాలు ఐఎస్‌ఒ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని

కలెక్టర్‌కు ఐఎస్‌ఒ సర్టిఫికెట్ అందజేస్తున్న దృశ్యం

ప్రతినిధులు గుర్తించి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఐఎస్‌ఓ సర్టిఫికెట్ ను ఆ సంస్థ ప్రతినిధి శివయ్య శనివారం కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌కు అందించి అభినందించారు. రాష్ట్రంలో ఈ విధమైన సర్టిఫికెట్‌ను తొలిసారిగా ప్రకాశం జిల్లా కలెక్టరేట్‌కు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జెసి కె.శ్రీనివాసులు, ట్రైనీ ఐఏఎస్ అధికారి శౌర్య మన్ పటేల్, డిఆర్‌ఒ ఆర్.శ్రీలత, కలెక్టరేట్ పరిపాలన అధికారి చిరంజీవి పాల్గొన్నారు.

ఎస్‌సి గ్రామాలలో మౌలిక వసతుల కల్పన

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

షెడ్యూల్డ్ కులాలు (ఎస్.సి.) ప్రజలు అధికంగా వివసిస్తున్న గ్రామాలలో అ ప్రాధమిక మౌలిక సదుపాయాలు కల్పించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం అమలవుతున్న తీరుపై సంబంధిత అధికారులతో శనివారం కలెక్టరేట్‌లో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ గ్రామాలలో తగిన మౌలిక సదుపాయాలు. కల్పించడంతోపాటు షెడ్యూల్డ్ కులాల ప్రజలు, ఇతర ప్రజలకు మధ్య సామాజిక, ఆర్థిక అంతరాలను తొలగించేలా అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటివరకు రెండు విడతలలో ప్రస్తుత ప్రకాశం జిల్లాలో 99 గ్రామాలను ఈ పథకంలో ఎంపిక చేసినట్లు జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్ ఈ సందర్భంగా కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో డిఆర్‌డిఏ పీడీ టి. రవికుమార్, ఐ.సి.డి.ఎస్. పి.డి. మాధురి, డిఈఒ వివిఎస్ సుబ్బారావు, జడ్పీ సిఈఒ బి. జాలిరెడ్డి, ఇన్‌ఛార్జి డిఎం,హెచ్‌ఒ డాక్టర్ సురేష్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఇ కొండయ్య, హౌసింగ్ పీడీ ఈమని పేరయ్య, ఎల్.డి.ఎం. అబ్దుల్‌రహీం, డ్వామా, ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

ఈవిఎం గోడౌన్ పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్థానిక భాగ్యనగర్‌లోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్(ఈవిఎం) గోదాములను రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి వెంకటేశ్వరరావు పరిశీలించారు. డిఆర్‌ఒ ఆర్.శ్రీలత, ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి ఆయన సందర్శించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు సంబంధించిన 12 నియోజకవర్గాల ఈవిఎంలు, బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాడ్స్‌ను ఆయన పరిశీలించారు.

● డిపిఒకు ఎంపీ మాగుంట పరామర్శ



జిల్లా పంచాయతీ అధికారి జి.వి.నారాయణరెడ్డిని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి శనివారం కిమ్స్ వైద్యశాలలో పరామర్శించారు. వైరల్ జ్వరంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కిమ్స్ సిఒఒ అంకిరెడ్డి పాల్గొన్నారు.

- ప్రజాశక్తి, ఒంగోలు

● ధర్నాకు వెళ్లవద్దని నోటీసు

ఈ నెల 25న అంగన్వాడీల ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ధర్నాలో పాల్గొనవద్దని ముందుగానే సిఐటియు నేత బోడపాటి హనుమంతరావుకు ముండ్లమూరు పోలీసులు నోటీసు ఇస్తున్న దృశ్యం

- ప్రజాశక్తి, ముండ్లమూరు

సమగ్రాభివృద్ధి కోసమే పాదయాత్ర

ప్రకాశం జిల్లా సమగ్రాభివద్ధి కోసం సిపిఎం చేపట్టిన పోరుబాట పాదయాత్ర జిల్లాలో 14 రోజుల పాటు కొనసాగింది. ప్రకాశం జిల్లాని వెనుకబడిన జిల్లాగా గుర్తించాలని, రూ.10 వేల కోట్ల ప్యాకేజీ ప్రకటించాలని, జిల్లాలోని పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లాలో ఆరు నియోజకవర్గాల పరిధిలో సెప్టెంబర్ 10 నుంచి 23వ తేదీ వరకు దొనకొండ నుంచి ఒంగోలు వరకు 14 రోజుల పాటు 300 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు 10 మంది ఈ పాదయాత్రలో 14 రోజుల పాటు పాల్గొన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, ఉపాధి కల్పనా ప్రాజెక్టులు, రోడ్లు, రైల్వే లైన్లు ,పరిశ్రమలు, విద్య, వైద్యం ఇలా అన్ని రంగాల్లో జిల్లా తీవ్రంగా వెనుకబడి ఉంది. జిల్లాను సమగ్రంగా అభివద్ధి చేయాలని ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చేందుకోసం ఈ పాదయాత్రను సిపిఎం చేపట్టింది. జిల్లాలో దీర్ఘకాలంగా నెలకొని ఉన్న సమస్యలతో పాటు గ్రామాలలో ఉన్న పలు రకాల సమస్యలను స్థానికులు సిపియం పాదయాత్ర బృంద నేతల దృష్టికి తెచ్చారు. పాదయాత్ర ముగింపు సందర్భంగా ఒంగోలులో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కోసం రూ.10 వేల కోట్లు తెస్తామన్న రాజకీయ పార్టీలకే రానున్న ఎన్నికల్లో ఓట్లు వేస్తామని ప్రజలు చెప్పాలని పిలుపునిచ్చారు.

స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుని అరెస్టు చేసి.. జైలుకు పంపడంతో ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో టిడిపి శ్రేణులు చేపట్టిన ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. టిడిపి వారు చేస్తున్న ఆందోళనలను కట్టడి చేయలేని పోలీసులపై ప్రభుత్వం చర్యలకు పూనుకుంటోంది. వారిని వీఆర్‌కు పంపడాలు, ఛార్జి మెమోలు ఇవ్వడాలు చేస్తోంది. బాపట్ల సముద్రతీరంలో చంద్రబాబుకు మద్దతుగా సైకత శిల్పాన్ని చెక్కిన కళాకారుడు మరియు టిడిపి నేతలపై పోలీసులు కేసులు నమోదు చేయడం గమనార్హం. కళాకారులపై కూడా పోలీసులు కేసులు నమోదు చేయడం భావప్రకటనా స్వేచ్ఛను హరించడమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య విమర్శించారు. ఈ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు.

ఈ ఏడాది రైతులు వ్యవసాయంలో గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. సక్రమంగా వర్షాలు పడక, జలాశయాల్లో నీరు చేరక ఖరీఫ్‌లో 30 శాతం సాగు కూడా జరగలేదు. రబీలో కూడా అదే పరిస్థితి కొనసాగుతోంది. బాపట్ల జిల్లా పరిధిలో కృష్ణా కాలువ, కొమ్మమూరు కాలువ, ప్రకాశం జిల్లాలో సాగర్ కాలువ ద్వారా సాగునీరు రాక రైతులు వ్యవసాయ పనులు దాదాపు నిలిపివేసి వర్షాల కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి ఉంది. చివరకు ఆరుతడి పంటల సాగుకు అయినా నీరు లభ్యమవుతాయా.? అన్న ఆందోళనలో రైతులున్నారు. కొద్దిపాటిగా కురుస్తున్న వర్షాలను నమ్మిన రైతులు వరి నార్లు పోసి,నాట్లు వేశారు. కానీ సరిపడా వర్షాలు కురవక సదరు వరిపైరు ఎండిపోయే పరిస్థితులు తలెత్తాయి. ఈ నేపథ్యంలో వారాబందీ విధానంలో అయినా రైతులకు సాగునీరు అందించాలని కోరుతున్నారు. కొమ్మమూరు కాలువకు అయినా కొంత మేర సాగునీరు విడుదల జరిగింది కానీ, సాగర్ కాలువ ద్వారా సాగునీటి విడుదల జరగకపోవడంలో వేల ఎకరాల్లో వరి సాగు నిలిచిపోయింది. మిరప సాగుకు కూడా పరిస్థితులు అనుకూలంగా లేక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా ప్రకాశం, బాపట్ల జిల్లాల పరిధిలో ఇప్పటికే ఐదుగురు యువకులు మరణించారు. వినాయకుని విగ్రహం కోసం ఒంగోలు వెళ్లి వస్తూ 216 జాతీయరహదారిపై మద్దిరాలపాడు వద్ద రోడ్డుపై నిలిపి ఉంచిన ట్రక్‌ను బైక్ ఢీ కొట్టిన కారణంగా ముగ్గురు యువకులు అక్కడికక్కడే మరణించారు. రేపల్లె మండలంలో కృష్ణా నదిలో వినాయక విగ్రహం నిమజ్జన కార్యక్రమంలో ఇద్దరు యువకులు మృతిచెందారు. జాతీయ రహదారులపై పోలీస్ పెట్రోలింగ్ అనేది నామమాత్రంగా ఉంటుంది. ఎక్కడ అయినా రహదారిపై వాహనాలు మరమ్మతులకు గురైన సందర్భాల్లో పాటించవలసిన రోడ్డు భద్రతా నియమాల గురించి ఎవరూ పట్టించుకోని కారణంగా రోడ్డుప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రధానంగా జాతీయ రహదారులపై నిలిచిపోతున్న వాహనాలను రోడ్డు మార్జిన్‌లోకి పంపకుండా రహదారిపైనే ఉంచుతున్నారు. పెట్రోలింగ్ వాహనాల వారు కూడా పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. దీంతో మరణాలు సంభవిస్తున్నాయి. అలాగే యువకులు కూడా ఒకింత నిర్లక్ష్యంగా బైక్‌లను నడిపి ప్రమాదాల బారిన పడుతున్నారు. అలాగే వినాయకుని విగ్రహాల నిమజ్జనంలో కూడా తగిన ముందు జాగ్రత్తలు లేని కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టవలసి ఉంది.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా